ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 5TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 160 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 160 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేడు రేషన్ దుకాణాల బంద్

### రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి
- కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి
- యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి
- కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష




**కామారెడ్డి,సెప్టెంబరు4:** వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో



# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

- తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి
- దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది
- కేంద్రహోంమంత్రి అమిత్ షా,నిర్మలా సీతారామన్‌లకు వినతి
- తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల

**న్యూఢిల్లీ,సెప్టెంబరు4:** ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని



# గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- అమిత్ షా రాకతో భద్రత మరింత కట్టుదిట్టం
- 6న ఉదయమే ఖైరతాబాద్ గణేశుడి తరలింపు

**హైదరాబాద్,సెప్టెంబర్4:** గణేశ్ మహానిమజ్జానానికి కేంద్రహోంమంత్రి అమిత్ షా రానుండడం తో ఈ యేడు ప్రత్యేకతను సంతరించుకోనుంది. దీనికితోడు పోలీసులు కూడా మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. తొలుత ఖైరతాబాద్ వినాయకుడిని ఉదయమే ట్రాలీ ఎక్కించి సాగనంపుతారు. శనివారం దర్శనాలకు అనుమతి లేదు. శనివారం జరిగే మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే



# కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

## ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య

**నాగర్‌కర్నూల్,సెప్టెంబరు4:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు.





# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు- చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగ కుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు.కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. అలాగే, లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కుర్దులో వరదలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో వంతెన పరిస్థితిపై ఏర్పాటు- చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వరదలతో పేదలు, రైతులు, విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులందరికీ వెంటనే పుస్తకాలు అందజేయాలని ఆదేశించాం. వరదల్లో నష్టపోయిన బీడీ, ఇతర పరిశ్రమ కార్మికులను ఆదుకుంటాం. కొడంగల్ ఎలాగో.. నాకు కామారెడ్డి కూడా అలాగే. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం జరగలేదు. సహాయక చర్యల్లో నేతలు, అధికారులు పాల్గొన్నారు. పలు శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాం. ముంపు ప్రాంత ప్రజలను కలుసుకునేందుకే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి

పేర్కొన్నారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. మీ కష్టాలకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చామని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని, కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం అందిస్తామని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని చెప్పారు. వరద బాధితులని పరామర్శించి అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పిఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.

# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ- ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల

కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షా కి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

# బడా గణేశ్ వద్ద పోకిరీ చేష్టలు

## 930 మందిని పట్టుకున్న షీటీమ్స్

హైదరాబాద్,సెప్టెంబరు4: దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ గణేశ్ మండపం పరిసరాల్లో ఆకతాయిల చేష్టలు హద్దు మీరాయి. 9 రోజుల వ్యవధిలో మహిళలను వేధింపులకు గురి చేసిన 930 మంది ఆకతాయిల్ని షీ టీ-మ్స్ అదుపులోకి తీసుకున్నాయి. వారిలో 55 మంది మైనర్లు కాగా.. మిగతావారంతా మేజర్లే ఉన్నట్లు- పోలీసులు వెల్లడించారు. గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో ఖైరతాబాద్ మహాగణపతి మండపం పరిసరాల్లోనే 15 మంది షీ టీమ్స్‌తో నిఘా ఏర్పాటు- చేశారు. నిమజ్జనం సమయంలో ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే.. డయల్ 100 ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు, యువతులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నవారిపై షీ టీ-ం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. కేవలం ఏడురోజుల వ్యవధిలోనే సుమారు 930 మంది పోకిరీలను షీ టీ-ం

రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం పెద్ద సంచలనంగా మారింది. షీ టీం దృష్టిలో పడిన వారిలో 55 మంది మైనర్లు కూడా ఉన్నారు. వీరిని కౌన్సెలింగ్‌కు హాజరుపరచగా, పెద్దవారి విషయంలో మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. కొంతమందిని కోర్టులో హాజరు పరచే విధంగా కేసులు నమోదు చేస్తున్నారు. గణేష్ ఉత్సవాల్లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే తప్పించుకోవచ్చని భావించిన పోకిరీలకు షీ టీం షాక్ ఇచ్చింది. గణేష్ మండపాల వద్ద, నిమజ్జనం ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు- చేసి, అనుమానాస్పదంగా ప్రవర్తించే వారిని గుర్తించి పట్టుకున్నారు. షీ టీం ఇన్‌చార్జి లావణ్య మాట్లాడుతూ, మహిళలు, యువతులపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిమజ్జనం పూర్తయ్యే వరకు మా టీంలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తాయి. మహిళలు ఎలాంటి భయం లేకుండా వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్సవ వాతావరణంలో సురక్షిత వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని పోలీసులు స్పష్టం చేశారు. మహిళల భద్రత కోసం నిరంతర నిఘా కొనసాగుతుందని, ఇలాంటి చర్యల వల్ల పోకిరీలు వెనకడుగు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కొడంగల్ ఎంతో ..నాకు కామారెడ్డి కూడా అంతే

**ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం**
**నష్టపోయిన రైతులను ఆదుకుంటాం**
**నష్టపోయిన విద్యార్థులకు భరోసా**
**జలమయమైన కామారెడ్డి జిఆర్ కాలనీలో పర్యటన**
**భాధిత ప్రజలతో చర్చించిన సిఎం రేవంత్**

కామారెడ్డి,సెప్టెంబరు4: నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజకవర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు- స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు- మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిలోని ఏ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందని పరిశీలనలో సీఎం గుర్తించారు. తాము పరామర్శించుడు మాత్రమే కాదని సాయం చేస్తామని వరద బాధితుల్లో సీఎం ధైర్యం నింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలన్నీ వంద శాతం పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలు నష్టపోయి ఉంటే ఆదుకుంటామని అన్నారు. వందేళ్లలో రానంత వరద వచ్చిందని, ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు నాయకులు తోడుగా ఉండాలని, భారీ వరదలకు పోచారం ప్రాజెక్టు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందని వరద బాధితులను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగించారు. పంట నష్టంపై నివేదిక రాగానే ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రైతులకు




హామీ ఇచ్చారు. బుడిగిడ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సీఎం పరిశీలించారు. లింగంపేట దగ్గర వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

# నేడు రేషన్ దుకాణాల బంద్

హైదరాబాద్,సెప్టెంబరు4: తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూత పడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమిషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది. వీటితో పాటు- డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
గత ఐదు నెలలుగా కమిషన్ బకాయిలతో పాటు గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించక పోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు. తాము ప్రకటించిన ఒకరోజు బంద్‌తోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని డీలర్లు హెచ్చరించారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే, రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా బియ్యం పంపిణీ నిలిపివేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే త్వరలోనే సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరికలు జారీ చేశారు.

# గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు-, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్‌ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి. మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్‌టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీలు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ గతేడాది 13,250 విగ్రహాల నిమజ్జనం జరగగా ఈ సంవత్సరం ఇప్పటికే 11,700 జరిగాయని తెలిపారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి దారుణం

వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని

వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపుర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయరహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# మరోమారు భారీగా డ్రగ్స్ పట్టివేత

## డ్రగ్స్ పెడ్లర్లతో పాటు 8మంది ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్

హైదరాబాద్,సెప్టెంబర్4: నగరంలో భారీ డ్రగ్ ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు .. డ్రగ్స్ సేవిస్తున్న పది మందిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌అదుపులోకి తీసుకుంది. ఇద్దరు పెడ్లర్లతో పాటు- 8 మంది ట్రాన్స్‌జెండర్ (గే) కన్స్యూమర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పెడ్లర్ల నుంచి వంద గ్రాముల ఎండీ ఎంఎస్ స్వాధీనం చేసుకున్నారు.ఓ యాప్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నట్లు- గుర్తించారు. ఇందులో ట్రాన్స్‌జెండర్లు (గే) సైతం ఉన్నట్లు- గుర్తించిన పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ నపుంసకులకు డ్రగ్స్ సప్లై చేసిన నైజీరియన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం పది మందిని అదుపులోకి తీసుకోగా.. అందులో 8 మంది గే లే ఉండటం గమనార్హం. నేటితరం యువతతో పాటు- పాఠశాల విద్యార్థుల్లోనూ మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.
వీటిని అరికట్టడానికి కేంద్రం, రాష్ట్రాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. తాజాగా ఈ జాబితాలో 'గే' లు సైతం చేరడం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ నిరోధక చట్టాలను పదును తేల్చడం, శిక్షల పెంపుతో పాటు- పోలీస్, కస్టమ్స్, ఎ-క్సై-÷-సజ్ తదితర విభాగాల సమన్వయంతో సమష్టి కార్యాచరణ చేపడుతున్నాయి. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించడం, జాతీయ డీ-ఎడిక్షన్ హెల్ప్‌లైన్ (14446) తీసుకురావడంతో పాటు- 'నశా ముక్త్ భారత్' వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. మాదక ముఠాల పనిపట్టడానికి ఏపీ పోలీస్ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు- చేశారు. డ్రగ్స్‌వల్ల వాటిల్లే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, బాధితులకు అండగా నిలవడం వంటి వాటికీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే, వీటితోపాటు- యువత డ్రగ్స్‌ను కోరుకోవడానికి కారణమవుతున్న సామాజిక, మానసిక అంశాలపై లోతైన అవగాహన అవసరం.

# డీజె సౌండ్‌కు గుండెపోటుతో యువకుడు మృతి

**విజయనగరం,సెప్టెంబర్4:**

బొబ్బాదిపేటలో వినాయక నిమజ్జనంలో విషాదం చోటు-చేసుకుంది. బొబ్బాదిపేటలో వినాయక నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర చేపట్టారు. హరీశ్(22) అనే యువకుడు డిజె ముందు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందాడని పరీక్షించిన వైద్యులు తెలిపారు. డిజె శబ్దానికి తట్టు-కోలేక అతడు చనిపోయాడని పరీక్షించిన వైద్యులు తెలిపాడు. భారీ శబ్దం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. శారీరక శ్రమ లేకుండా ఎక్కువ సేపు డ్యాన్స్‌లు చేస్తే శరీరం అలసటకు గురై గుండెపోటు- పోటు- వచ్చే అవకాశం కూడా ఉంది. గ్రామ ప్రజలు శోక సంద్రంలో మునిగిపోయారు. మృతుడి కుటు-ంబ సభ్యులు కన్నీంటిపర్యంతమయ్యారు.

# స్కూలు బస్సు కిందపడి చిన్నారి మృతి

నల్గొండ,సెప్టెంబర్4: నల్గొండలో విషాదం చోటు-చేసుకుంది. స్కూల్ బస్సు కిందపడి ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారి మృతిచెందింది. దేవరకొండ రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన బాలికను జస్మిత (4)గా గుర్తించారు. బస్సును డ్రైవర్ రివర్స్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్రగాయాలపాలైన చిన్నారిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతిచెందినట్లు- నిర్ధరించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# భారీ మట్టి గణపతి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

## పలు మండపల్లో అన్నసంతర్పణలో కార్యక్రమల్లో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డీంచిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**

వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గురువారం రోజున పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 61 అడుగుల భారీ మట్టి గణపతిని అలాగే పట్టణంలోని టీచర్స్ కాలని, భూంనగర్, ఆర్యవైశ్య భవనం, స్వర్ణకార సంఘం, తిలక్ నగర్, జ్యోతినగర్, సుభాష్ నగర్, చైత్యన కాలని, రంగంపల్లి మరియు పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డీంచారు ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే విజయరమణ రావుని ఘనంగా శాలువాలతో సత్కరించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు మహిళలు భక్తులు మరియు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సింగరేణి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-04 అక్షరం**

సింగరేణి మైనింగ్ సంబంధించి పెండింగ్ భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో సింగరేణి ఆర్ జి 2 ఓపెన్ కాస్ట్ మైనింగ్ కోసం 86 ఎకరాలు సేకరించాల్సి ఉండగా 76 ఎకరాలకు అవార్డు పాస్ చేయడం జరిగిందని, మిగిలిన 10 ఎకరాలకు 10 రోజులలో అవార్డు పాస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్జి 3 సంబంధించి లద్నాపూర్ గ్రామంలో పోచమ్మ ఆలయ పనులు సెప్టెంబర్ 10 నాటికి పూర్తి చేయాలని అన్నారు. ఆర్జి 2 పరిధిలో పెద్దంపేట గ్రామంలో ఎకరం భూమికి పరిహారం, అందులో ఉన్న నిర్మాణాలకు సైతం పరిహారం ఆదేలా చూడాలని అన్నారు.ఆర్జి 1 పరిధిలో సుందిళ్ల గ్రామంలో సింగరేణి లీజ్ భూమి ఉన్న రైతులకు పరిహారం త్వరగా రిలీజ్ చేయించాలని అన్నారు .ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సింగరేణి ఆర్జి 1, ఆర్జి 2,ఆర్జి 3 మేనేజర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది...



**పాఠశాల కరస్పాండెంట్ మలిగి రెడ్డి సుధా అర్జున్ రెడ్డి.**

**మహబూబాబాద్, ప్రతినిధి (సెప్టెంబర్ 4) న్యూస్ :**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ మలిగిరెడ్డి సుధా అర్జున్ రెడ్డి తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధించి ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని చాటిచెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాలయ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వివరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది చాటిచెప్పారు. విద్యార్థులు విద్యాశాఖ అధికారులుగా, ప్రధాన ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మలిగిరెడ్డి సుధా అర్జున్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని, అట్టి వృత్తిని విద్యార్థులు ఎంతో గౌరవించి తాము ఉపాధ్యాయులుగా చక్కగా వివరించారని కొని ఆడారు. గతంలో ఇదే పాఠశాలలో విద్యనుభ్యసించిన అనేక మంది విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఎన్నో ఉన్నతమైన స్థానాలు అదిరించరని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో విద్యనుభ్యసిస్తున్న ప్రస్తుత విద్యార్థులు అదే స్థాయిలో రాణించే విధంగా కృషిచేసి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సూర్య కుమారి, పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్, ఉపాధ్యాయులు ప్రవీణ్, ఉపేందర్, ప్రభాకర్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి...

**- మాజీ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్**



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)**

విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ అన్నారు.గణపతి నవరాత్రుల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో బజరంగ్దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పర్శరాములు గౌడ్, బజరంగ్దళ్ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని అన్నారు.గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ కేక్ కట్టింగ్ చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు దీనిలో భాగంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ వారిని మరియు ప్రిన్సిపల్ ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రొఫెసర్గా మరియు వైస్ ఛాన్సలర్ మన దేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎనలేని సేవలు అందించారని వారి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు తో సత్కరించడం జరిగిందని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు గొప్పగా ఎదగాలని సూచించారు ఈకార్యక్రమంలో కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ జె రవీందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం...



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్**

: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే గణపతి నిమజ్జనం ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనంలో ఎక్కడ కూడా లైట్స్ లేవని, గుంతలు ఉన్న చోట చిప్స్ నింపాలని ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని గుండ్ల చెరువు, నాయిని చెరువు, ధర్మారం చెరువు, రామన్నపల్లి చెరువు, కొత్తపల్లి చెరువు ప్రాంతంలో లైట్స్ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కాకతీయ హాస్టల్ , అంబేద్కర్ చౌక్ , గాంధీ చౌక్, లాంటి ప్రాంతాలలో మినరల్ వాటర్ డ్రమ్ పై కొత్త క్లాత్ తో కప్పి గ్లాస్ నీరు ప్రజలకు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ నిమజ్జనంలో బాధ్యత లేకుండా పని చేసిన చొ కటిన చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ వికాస్, టిపిబివో దీపిక , శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## భగవంతుడు కృప ప్రతి ఒక్కరిపై ఉండాలి... కార్మిక నాయకుడు మంగళంపెల్లి రాజ్ కుమార్.

**మహబూబాబాద్,బ్యూరో అక్షరం న్యూస్ సెప్టెంబర్ 3.**



భగవంతుని కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని కార్మిక నాయకుడు మంగళంపెల్లి రాజ్ కుమార్ మొక్కలు చెల్లించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం పురపురక సంఘ పరిధిలోని 31 వ వార్డు హనుమంతుల గడ్డ హరిజనవాడ ప్రాంతంలో రాకింగ్ బాయ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ విఘ్నాలకు అధిపతి విగ్నేశ్వరున్ని భక్తి శ్రద్ధలతో పూజించుకొని భగవంతుని ఆశీర్వాదం పొందాలని తెలుపుతూ, యువత మత్తు పదార్థాలకు, వ్యసనాలకు బానిసగా మారకుండా, అన్ని రంగాలలో ముందుండి ప్రతిభ కనబరచాలని సూచిస్తూ, ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవనం గడపాలని గణనాథున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, తప్పెట్ల ఖుషి, తగరం వివేక్, తప్పెట్ల హర్షవర్ధన్, పుచ్చకాయల కమల్, తీగల చరణ్, పార్నంది కుమారస్వామి, గాదాల హేమంత్, తప్పెట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలించిన పోలీస్ కమిషనర్.

**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఎసిపి శ్రీనివాస్ జి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమగు జేసీబీలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్ లు అవసరమగు చోట ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బంది, పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ, రూరల్ సీఐలు, ఎస్ రామకృష్ణ గౌడ్, లక్ష్మి నారాయణ, కరెంట్ ఏఈలు, మేనేజర్ జి రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## 25వ డివిజన్లో గణపతిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

జ్యోతి నగర్ ఎంపీటీసీ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గౌరవ అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ రామగుండం లిఅరుణశ్రీలి గురువారం 25వ డివిజన్ చంద్రబాబు కాలనీ శ్రీ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు చేసి స్వామివారికి నైవేద్యం నివేదించారు. చంద్రబాబు కాలనీ అభివృద్ధి కమిటీ వారు కమిషనర్ ని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించినారు. వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు. రేపు జరిగే నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరినారు. వీరితో పాటు మున్సిపల్ ఈ ఈ. లిరామన్ పాల్గొన్నారు. అధిక సంఖ్యలో కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని
పూర్వ 45వ డివిజన్ కార్పొరేటర్
లిదాసరి ఉమాదేవి సాంబమూర్తి నిర్వహించారు.



## మరో ఐదు రోజుల్లో ముగుస్తున్న 100 రోజుల కార్యక్రమం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



వందరోజుల కార్యక్రమం మరో ఆరు రోజుల్లో ముగుస్తుంది. నగరపాలక సంస్థ గత 94 రోజులుగా రామగుండం వివిధ డివిజన్లో అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఈనెల 10న ఈ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం ముగుస్తుంది.

వంద రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఇందిరా నగర్ లో క్లీన్ లీ నెస్ టార్గెట్ యూనిట్ గా గుర్తించిన గార్బేజ్ వల్నరెబుల్ పాయింట్ శుభ్రం చేశారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించగా సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , వార్డు అధికారి సాయి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ జవాన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్యకు 10కేజీల డ్రైఫ్రూట్స్ విప్పపువ్వు లడ్డూ సమర్పించిన భక్తుడు

### భద్రాచలంలో 18 ఏళ్లుగా మట్టి గణపతితో నవరాత్రోత్సవాలు కొనసాగింపు
### భక్తితో పాటు పర్యావరణం కాపాడటమే యంగ్ బాయ్స్ ఉద్దేశ్యం





**భద్రాచలం సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్ర పట్టణంలో యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మట్టి గణపయ్యకు 10 కేజీల విప్పలడ్డూను సమర్పించాడు బోర పెద్దిరెడ్డి అనే భక్తుడు, అనంతరం గణపతి మహారాజుకు దూపదీపనైవేద్యలు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాద్రి రామయ్య వనవాసం చేసిన ఈ ప్రాంతంలో వైకుంఠ రాముడికి అత్యంత ప్రీతిపాత్రనైనది కూడా విప్ప ప్రసాదమే అని పర్యావరణ రహిత విగ్రంగా పేరొంది 18 అడుగుల మట్టి గణపయ్యకు వాటర్ కలర్స్ తో సుందరంగా కొలువై పూజలందుకుంటున్న గణపతి మహారాజుకు విప్పాపువ్వ డ్రైఫ్రూట్స్ లడ్డు అందించి మొక్కును తీర్చుకున్నానని భక్తుడు తెలిపాడు. బొజ్జ గణపయ్యకు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పి. శ్రీకాంత్ రెడ్డి, మల్లెల లోకేష్ కుమార్, సీరపు సాయి సంపత్ రెడ్డి, ఆకుల వెంకట్, బెల్లంకొండ పుష్పగిరిలు పాల్గొన్నారు.

**18 అడుగుల మట్టి మహా గణపయ్య**

భద్రాచల పట్టణంలో ప్రభుత్వ ఏరియా అసువత్రి సెంటర్ నందు గణపతి నవరాత్రి ఉత్సవాలు వినూత్నంగా జరుగుతున్నాయి. ప్రతి యేటా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్టిస్తూ గత 22 ఏళ్లుగా యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ ఉత్సవాలను నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని బొంబాయి ప్రాంతం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 18 అడుగుల భారీ మట్టి మహా గణపయ్య విగ్రహం పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

**ఆరోగ్యానికే కాదు.. భక్తికి, పవిత్రతకూ విప్పలడ్డూనే అతి ముఖ్యం**

విప్పపూల లడ్డు భద్రాచలం ఏజెన్సీలోని విస్తారంగా లభించే అటవీ ఉత్పత్తుల్లో విప్ప పువ్వు ఒకటి. గిరిజనులు సేకరించిన విప్ప పువ్వు ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే గాక అనేక అనారోగ్య సమస్యలను రూపుమాపే దివ్య ఔషధ గున్నాలన్న 10 కేజీల విప్పపువ్వు డ్రైఫ్రూట్స్ లడ్డూను తయారు చేసి గణపతి మండపంలో సమర్పించి భక్తిని చేటుకున్న బోర పెద్దిరెడ్డి అనే భక్తుడిని పట్టణ ప్రముఖులు ప్రశంశించారు.

# ముగిసిన ఆది కర్మయోగి అభియాన్ శిక్షణ

### సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి మండల లెవెల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






**భద్రాచలం సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)**

గిరిజన ప్రజలు నిరాశ చెందకుండా తెలంగాణ కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి మండల లెవెల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. గురువారం ఐటీడీఏ సమావేశం మందిరంలో మండల లెవెల్, బ్లాక్ లెవెల్ మాస్టర్ శిక్షకులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం విజయవంతంగా నిర్వహించడానికి అందించిన మూడు రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణలో జిల్లా లేవల్ కమిటీ శిక్షకులు అందించిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా అర్థం చేసుకున్నట్లు నాకు అవగతమైందని, ఇదే స్ఫూర్తితో ముందుగా గిరిజన గ్రామాలకు సందర్శించినప్పుడు గ్రామంలో గ్రామ సభ ఏర్పాటుచేసి పథకాలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రత్యేకంగా ఒక బోర్డుపై వ్రాయించి, ప్రజలకు ముందుగా వారికి అర్థమయ్యే రీతిలో బోధన, ప్రజలు ఆలోచించేలా ప్రోత్సహించాలని అన్నారు. గిరిజన ప్రజలకు వారి తాత ముత్తాతల నాటి పద్ధతులు ఎలా ఉన్నాయో అవి పూర్తిస్థాయిలో వారికి తెలియజేసి, ఇప్పుడు ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించి వారు తీసుకునేలా చూడాలని అన్నారు. ఈ గ్రామంలో ఒక్కొక్క శాఖకు ఎన్జీవో సాథిలను నియమించినందున వారి ద్వారా గిరిజన ప్రజలకు అర్థమయ్యేలా వారి భాషలోనే తెలియజేయాలన్నారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజనుల ఇలవేల్పులతో పాటు ప్రకృతి పరంగా చెట్లు నాటించేలా చూడాలని, మునగ చెట్లు, ఇప్పపువ్వ చెట్లు, ఇతర పాల సహాయాలకు సంబంధించిన చెట్లను నాటించడంతోపాటు వాటి లాభాల గురించి పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాల గురించి గ్రామస్తులు చర్చించుకొని సంక్షేమ పథకాలు లబ్ధి పొందేలా చూడాలన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో అనేక రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని, ఆ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వారి దరికి చేరేలా చూడాలని, గ్రామాలలో ఉత్సాహవంతులైన యూత్ మరియు పెద్దలకు క్లుప్తంగా తెలియజేస్తే గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ పథకాల గురించే చర్చించుకొని లబ్ధి పొందుతారని, మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ముందుకు పోయేలా చూడాలని అన్నారు. అనంతరం మూడు రోజుల శిక్షణ తీసుకున్న బ్లాక్ లెవెల్ మండల లెవెల్ కమిటీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఆది కర్మయోగి అయిన నేను భద్రాద్రి రామయ్య సాక్షిగా ఆదివాసుల అభ్యున్నతి కోసం నిస్వార్ధంగా అంకితభావంతో నిరంతరం పాటు పడతానని మనస్ఫూర్తిగా సేవా దృక్పథంతో ఎన్ని అడ్డంకులు వచ్చినా నిరాశ చెందకుండా లక్ష్యాన్ని సాధించే వరకు కృషి చేస్తానని వారి నమ్మకాలను భావజాలాన్ని గౌరవిస్తూ నా విధులను నిర్వహిస్తానని మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నానని గిరిజన సంపూర్ణ ఉన్నతి నా కర్తవ్యం అని ప్రతిజ్ఞ చేశారు. మూడు రోజుల శిక్షణ పొందిన కమిటీ సభ్యులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏఓ సున్నం రాంబాబు, డిఎంటి కమిటీ సభ్యులు మధువరన్, రాంబాబు, సలీం, జగదీష్, ప్రశాంత్, సంతోష్, రూప తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్దంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జిఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నలు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్దికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు–, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు– 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్‌టీ– మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్‌టీ– రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జిఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

**జిఎస్టీ భారాలతో తప్పుదోవలో కేంద్రం ఘాటుగా వమర్శలు చేసిన చిదంబరం**

వస్తుసేవల పన్నుపై కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్లూ తప్పుదోవలో వెళ్లిందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శించారు. ఆ తప్పును గ్రహించి తాజాగా యూటర్న్ తీసుకుందని అన్నారు. ఈనెల 22 నుంచి 5, 18 శాతాల శ్లాబులు తీసుకొస్తున్నామని ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో చిదంబరం స్పదించారు. 'జీఎస్టీ హేతుబద్ధీకరణ, రేట్లు– తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ, ఈ నిర్ణయం తీసుకోవడానికి 8 ఏళ్లు పట్టడం చాలా ఆలస్యమేనని పేర్కొన్నారు. జీఎస్టీ రూపకల్పన సరిగా లేదని కాంగ్రెస్ సహా పలువురు ఆర్థికవేత్తలు గతంలోనే ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మధ్యతరగతి, పేద ప్రజలు ఈవిషయంపై గొంతెత్తినా ప్రభుత్వం వినిపించుకోలేదని ఆరోపించారు. జీఎస్టీ ఎల్లప్పుడూ 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్'లా ఉండాలని చిదంబరం ఆకాంక్షించారు. తాజా నిర్ణయంతో పేద, మధ్యతరగతి వర్గాలకు కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. లోపభూయిష్టమైన జీఎస్టీ డిజైన్, సంక్లిష్ట శ్లాబులను ప్రభుత్వం, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పలుమార్లు సమర్థించుకున్నారని చెప్పారు. నిన్నటి మార్పులకు వారే చప్పట్లు– కొట్టుకోవడం గమనించాల్సిన విషయమన్నారు. వృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమా? అని ప్రశ్నించారు. అసలైన జీఎస్టీ 2.0 కోసం ఎదురుచూస్తున్నానని కాంగ్రెస్‌కు చెందిన మరో సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. జీఎస్టీ 1.5 సంస్కరణలు బాగున్నాయన్నారు.

తమ ఆదాయాలను రక్షించుకోవడానికి మరో ఐదేళ్లు పరిహారం పొడిగించాలని రాష్ట్రాలు చేస్తున్న డిమాండ్ ఇంకా మిగిలేఉందని గుర్తు చేశారు. నూతన జీఎస్టీ ప్రైవేటు పెట్టుబడులకు ఊతమిస్తుందా? ఎంఎస్‌ఎంఈ లపై భారాన్ని తగ్గిస్తుందా? అనే ప్రశ్నలకు కాలమే సమాధానమివ్వాలన్నారు. జీఎస్టీ 1.0 తుది అంకానికి చేరిందనే విషయాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎట్టకేలకు గుర్తించారన్నారు. 2017లోనే కాంగ్రెస్ దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిందని చెప్పారు.

# పేకాట స్థావరం పై గోదావరిఖని వన్ టౌన్ పోలీసుల ఆకస్మిక దాడి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ గాంధీ నగర్ (వంక బెండు) ప్రాంతం లోని ఒక ఇంట్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడి చేసి, పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 11,840/– రూపాయల నగదు,07 సెల్ ఫోన్ లు పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వారిని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి కేసునమోదు చేశారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కరీంనగర్ కమిషనర్ గౌస్ అలాం





**కరీంనగర్/ హుజురాబాద్/సెప్టెంబర్04/అక్షరం న్యూస్:**

హుజూరాబాద్ పట్టణంలో నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన కరీంనగర్ సిపి గౌస్ అలాం అనంతరం నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్ జి, హుజురాబాద్ టౌన్ కరుణాకర్, హుజూరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ ,జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ ,జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ ,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ,ఎలక్ట్రిసిటీ ఏఈ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ,మెడికల్ ఆఫీసర్ జరీనా,ఇరిగేషన్ ఏ ఈ కీర్తి పాల్గొన్నారు.

# లబ్ధిని వినియోగదారులకు అందించండి

### జీఎస్టీ తగ్గింపుపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందించాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ తగ్గింపు లబ్ధిని పూర్తి స్థాయిలో ప్రజలకు అందించాలని పరిశ్రమ వర్గాలకు పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదే అతిపెద్ద పన్ను సంస్కరణ అని మంత్రి పేర్కొన్నారు. దీన్ని 'గేమ్ చేంజర్'గా అభివర్ణించారు. 2047 కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ఈ సంస్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దాదాపు అన్ని రంగాల్లో డిమాండ్ పెరుగుతుందన్నారు. ఫలితంగా పెట్టుబడులు పెరుగుతాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ సంస్కరణలు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని గోయల్ చెప్పారు. స్వదేశీ వస్తువుల విక్రయాలను భారీగా ప్రోత్సహించా లని పరిశ్రమ వర్గాలను కోరారు. గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి గోయల్ మాట్లాడారు

# జీఎస్టీ భేటీలో హైడ్రామా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమల్లోకి వచ్చిన ఎనిమిదేళ్ల తర్వాత భారీ సంస్కరణలు తీసుకొచ్చారు. అయితే, బుధవారం ఢిల్లీలో జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో హైడ్రామా చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. జీఎస్టీ మండలి భేటీ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల మీడియాతో మాట్లాడుతూ.. జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు చెప్పారు. కానీ, జీఎస్టీ తగ్గింపు వల్ల తమకు భారీగా నష్టం వాటిల్లుతుందని ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయంపై బెంగాల్ కాస్త గట్టిగానే నిరసన వ్యక్తం చేసినట్లు తెలిసింది. వాస్తవానికి బుధవారం రాత్రి 7 గంటలకే జీఎస్టీ మండలి భేటీ ముగియాల్సి ఉంది. కానీ, బెంగాల్, కేరళ, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో.. రాత్రి 9.30 గంటల వరకు సమావేశం కొనసాగినట్లు తెలిసింది. వారి అభ్యంతరాలపై కేంద్ర మంత్రి నిర్మల స్పం దిస్తూ.. రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. సుదీర్ఘంగా జరిగిన ఈ భేటీలో తొలుత బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల మంత్రులు జీఎస్టీ తగ్గింపునకు అంగీకరించినట్లు తెలిసింది. కర్ణాటక, కేరళ మంత్రులు మాత్రం పరిహారం ఇవ్వాల్సిందేనంటూ పట్టుబట్టినట్లు సమాచారం. ఈ అంశం పై చర్చను గురువారానికి వాయిదా వేయాలని కోరినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఛత్తీసగఢ్ ఆర్థిక మంత్రి కల్పించుకొని.. జీఎస్టీ రేట్ల తగ్గింపునకు కర్ణాటక, కేరళ అంగీకరించకపోతే ఓటింగ్‌కు వెళ్దామని ప్రతిపాదించినట్లు సమాచారం. నిర్మల కూడా దానికి అంగీకరించగా.. బెంగాల్ మంత్రి కలగజేసుకొని కర్ణాటక, కేరళ మంత్రులకు నచ్చజెప్పినట్లు తెలిసింది. ఈ తతంగం వల్లే జీఎస్టీ తగ్గింపు ప్రకటన ఆలస్యంగా వెలువడినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.



# పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-04 అక్షరం న్యూస్**

పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ పాఠశాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి విద్యా శాఖలో ఇటీవల వచ్చిన పదోన్నతుల కారణంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత రాకుండా మండల పరిధిలో అవసరమైన చోట అడ్జస్ట్ మెంట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సింగల్ టీచర్ స్కూల్ సంఖ్య తగ్గించాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట హెల్పర్ ల ఏర్పాటు అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించి బోధన విధానం మెరుగయ్యేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో సబ్జెక్టు వారిగా సిలబస్ డిస్కస్ చేయాలని, పిల్లలు అధికంగా భాగస్వామ్యం అయ్యేలా బోధన ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ నరేందర్, ఎస్ ఓ లు షేక్ ,మల్లేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గించిన జీఎస్టి ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుంది

**మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు**



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గించడంపై హర్షిస్తూ పెద్దపల్లి లో బీజేపీ నాయకులు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు బిజెపి పెద్దపల్లి పట్టణ మరియు మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మరియు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి పట్టణ కేంద్రంలో మోడీ చిత్ర పటనికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈసందర్బంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన న్యూఢిల్లీలో జిఎస్టి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పాల ఉత్పత్తుల నుండి ఆటోమొబైల్స్ వరకు జీఎస్టీ రేట్ల మీద కీలక నిర్ణయం తీసుకోన్నారు. అలాగే రోజువారీ వినియోగ వస్తువులపై పన్ను రేట్లను తగ్గించడానికి వస్తువులు, సేవల పన్ను సవరణలపై కూడా కీలక నిర్ణయం తీసుకోన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిఎస్టి సంస్కరణలను ప్రకటించి దీపావళికి దేశ ప్రజలకు మంచి గిఫ్ట్ ఇస్తున్నట్లుగా ఉందన్నారు అన్ని ఆహార పదార్థాలపై ఏకరీతి 5% పన్ను విధించే అవకాశం ఉందని ప్రస్తుతం వీటిపై వేర్వేరు రేట్ల విధించబడుతున్నాయని రిఫ్రిజిరేటర్లు, టీవీలు, ఎయిర్ కండిషనర్లపై కూడా జిఎస్టి తగ్గించవచ్చు అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీపై తీసుకున్న నిర్ణయం వల్ల ప్రతి పేద మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్ బోలోవేన సురేందర్ మండల ప్రధాన కార్యదర్శి మామిడి ఉమేష్ బొడ్డుపల్లి కుమార్ ముంజ రాజేంద్రప్రసాద్ బొడ్డుపల్లి అంజి కుక్క అంజి షిండే శివసాయి బండారి శ్రీకాంత్ నవీన్ కలవేన అంజి దేవేందర్ పోతుల సంజీవ్ మధు ప్రశాంత్ రమేష్ రాజు కార్యకర్తలు పాల్గొన్నారు

# తాగునీటి పైప్లైన్ పనులు ప్రారంభించిన.. మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 4 అక్షరం న్యూస్:**

మండలంలోని గంగారం గ్రామంలో గురువారం తాగునీటి పనులను కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ సర్పంచి ఈద సత్యనారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, స్థానిక నాయకులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన కలెక్టర్ నిధుల నుంచి నాలుగు లక్షల నిధులు మంజూరు చేయించారు. ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించేందుకు గురువారం పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నేదురు రమేష్ బద్రి, ఊసనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ముసుకు మధు, నాయకులు గుడ్ల సంపత్ ,మేడి అశోక్ గౌడ్ ,పాలకుర్తి పరశురాములు గౌడ్, బాలే శివప్రసాద్, చీర ఓదెలు, ఆవుల రామన్న ,పైడిపల్లి రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ ,ఆరెల్లి లక్ష్మణ్, బోయిని రాజకుమార్, కొంకటి శ్రీకాంత్, ముష్కి రాజ్ కుమార్, ఈర్ల ప్రశాంత్, మిర్యాల మల్లేష్,తదితరులు పాల్గొన్నారు

# చేతి కందిన పంటను పీకేసిన ఫారెస్ట్ వారిపై చర్యలు తీసుకోవాలి - సిపిఐ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు, అక్షరం న్యూస్ /సెప్టెంబర్ 4**

బూర్గంపాడు మండల పరిధిలోని ముసలమడుగు గ్రామపంచాయతీ లో ఉన్న చెరువు సింగారం ఎస్టీ కాలనీలో ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బూర్గంపాడు మండల సమితి మరియు జిల్లా నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ వారు గిరిజన మహిళ తాటి కాసులమ్మకు చెందిన పత్తి పంటను, పీకిన రెండు ఎకరాల పత్తిని చూడడం జరిగింది. మరియు స్థానికులను అడిగి జరిగిన సంఘటన విచారించడం జరిగింది.ఫారెస్ట్ వారు దౌర్జన్యాలకు పాల్పడుతూ మా పంట పొలాలను నాశనం చేస్తూ మమ్మలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పినారు. అందులోని భాగమే ఫారెస్ట్ వారు ఒంటెద్దు పోకడలు మానుకొని గిరిజనులపై దాడులు ఆపాలని ఫారెస్ట్ వారిని సిపిఐ పార్టీ హెచ్చరించడం జరిగింది. మరియు తాటి కాసులమ్మ రెండు ఎకరాల పత్తి పంటను పీకేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముువ్వావెంకటేశ్వరరావు( లడ్డ ), వ్యవసాయ కార్మిక సంఘం %దీఖవీఖ%జిల్లా ఉపాధ్యక్షులు పేరాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెరువు సింగారం గ్రామం లో తాటి కాసులమ్మ అనే ఆదివాసీ గిరిజన మహిళ భర్త చనిపోవడంతో ఒంటరి మహిళ, ఐదుగురు అడపిల్లలతో ఆమె జీవనం కొనసాగిస్తుంది. 2007సంవతసరంలో నాలుగు ఎకరాల పోడు భూమికి అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నది,2009 సంవత్సరం లో అటవీ హక్కుల జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి హక్కు పత్రం ఇచ్చింది.కానీ సెప్టెంబర్ 1 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లయిన కోంద్రు నాగరాజు, రామ్మూర్తి లు తాటి కాసులమ్మ రెండు ఎకరాల పత్తి చేనులో అక్రమంగా జొరబడి పత్తి మొక్కలు పీకేసినారు.దీంతో పత్తి పంట పై ఆధారపడి జీవిస్తున్న కాసులమ్మకు తీవ్ర నష్టం వాటిల్లింది. కావున ఆమెకు ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పత్తి చేను పీకిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు అలవాల సీతారామరెడ్డి, మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం.సిద్దారపు సుబ్బారెడ్డి .సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి .ఎస్ పుల్లయ్య,రాంబాబు, జనార్దన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 10 లోపు టాస్క్ కోర్సులలో యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలో టాస్క్ కోర్సుల పై అవగాహన కల్పించాలి**

**2023-2024 - 2024-2025 పాసైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన**

**టాస్క్ కోర్సుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**

సెప్టెంబర్ 10 లోపు టాస్క్ కోర్సులలో యువత రిజిస్ట్రేషన్ చేసుకొవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టాస్క్, జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ, ఇంజనీరింగ్, వివిధ వృత్తి నేర్పిన కోర్సులు పూర్తి చేసిన వారిలో ప్రస్తుతం 30 శాతం అభ్యర్థులకే ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, వీటిని కనీసం 60 నుంచి 65 శాతానికి పెంచడమే లక్ష్యంగా టాస్క్, టీ- హబ్, టీ -వర్క్స్ వంటి వివిధ సంస్థలు పని చేస్తున్నాయని అన్నారు. టాస్క్ , జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో 2023-2024 %డ% 2024-2025 విద్య సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు టెలి పెర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కల్పించబడునని,యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, ఇతర నైపుణ్య శిక్షణ 15 రోజుల పాటు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. శిక్షణ తర్వాత అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు వివిధ నైపుణ్య కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని, సెప్టెంబర్ 10 లోపు ఆసక్తి గల యువత తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు శిక్షణ పొందిన అనేక మంది అభ్యర్థులకు 3 నుంచి 7 లక్షల రూపాయల ప్యాకేజీ లతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉపాధి లభించిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీ తో పాటు సాఫ్ట్ స్కిల్స్, ఇతర శిక్షణ చాలా అవసరమని అన్నారు. ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు అందించే కోర్సులు, నైపుణ్య శిక్షణ గురించి డిగ్రీ, ఇంజనీరింగ్, ఇతర వృత్తిని పుణ్య కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు .ఈ సమావేశంలో టాస్క్ ప్రతినిధులు ప్రదీప్ రెడ్డి ప్రోగ్రామ్ మేనేజర్ , సుధీర్ గారు మరియు టెలిపర్ఫోన్స్ కంపెనీ ప్రతినిధులు గీతు చక్రబర్తి వైస్ ప్రెసిడెంట్ , అతుల్ శర్మ - సీనియర్ డైరెక్టర్ , జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతి రావు , మేనేజర్ గంగ ప్రసాద్, కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10 నుంచి 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు నమోదు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**స్కావెంజర్ ను వినియోగించుకుని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**ప్రతి పాఠశాలలో కనీసం 80% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందాలి**

**విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-04 అక్షరం న్యూస్**

సెప్టెంబర్ 10 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు , టీచర్ల హాజరు శాతం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు, విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల హాజరు కేవలం 60 నుంచి 65 మధ్యలో మాత్రమే ఉంటుందని, ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని అన్నారు.సెప్టెంబర్ 10 నుంచి విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా జరగాలని దీనిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలకు సంబంధించిన వివరాలను యూ.డి.ఐ.సి నందు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. పాఠశాలలకు కేటాయించిన స్కావెంజర్ ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్కావెంజర్ సంబంధించిన మూడు నెలలు జీవిత భత్యాల చెల్లించామని, పండగ ముందుగానే మరో 3 నెలల జీతం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రస్తుతం అంటూ వ్యాధులు , సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని , పిల్లలకు అందించే ఆహారం పాఠశాల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు ఇంజనీరింగ్ అధికారులతో సమయం చేసుకుంటూ తయారు చేయాలని అన్నారు. విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ పరీక్షల్లో వచ్చిన ఫలితాలను పరిశీలించి విద్యా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నిర్దేశించుకున్న అకాడమిక్ లక్ష్యాలను ఏ విధంగా పూర్తి చేయాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీసం 80% విద్యార్థులకు విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠ్యాంశాల బోధనలో బెస్ట్ టిఎల్ఎం ఫాలో చేయాలని అన్నారు.పిల్లలు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా చూడాలని, పిల్లల గ్రహణ శక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పిల్లల పదజాలం పెరిగేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో వచ్చే సూచనలు సలహాలను క్రోడీకరిస్తూ రాబోయే 2 నెలల కాలంలో సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించు కోవాలని కలెక్టర్ సూచించారు. మన పాఠశాలల్లో అందే విద్యా ప్రమాణాల పురోగతి రెగ్యులర్ గా పరీక్షించాలని అన్నారు .ఈ సమావేశంలో ఎస్ ఓ షేక్, మండల విద్యాశాఖ అధికారులు , హెడ్మాస్టర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిఎంహెచ్ ఓకు పుష్పగుచ్ఛం ఇస్తున్న వైద్య సిబ్బంది



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 4 అక్షరం న్యూస్:**
మండలంలోని కునారం గ్రామ పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది గురువారం పెద్దపల్లి డి.ఎం.హెచ్.ఓ వాణిశ్రీ ని కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ లు లక్ష్మణ్, శ్రీనివాస్ వినీత్, ఏఎన్ఎంలు శైలజ, విజయ, శోభ ,కవిత తదితరులు డి.ఎం.హెచ్.ఓ ను కలసిన వారిలో ఉన్నారు.

# వెన్నంపల్లి గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

## నియోజక వర్గ అభివృద్ధి నా లక్ష్యం..ఎమ్మెల్యే విజయ్



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 4 అక్షరం న్యూస్:**
నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో గురువారం రూపాయలు 20 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణాల కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆ గ్రామంలో వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు, రైతుల సన్న వడ్లకు బోనస్, ఎకరాకు రైతులకు 6000 పెట్టుబడి, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారు అన్నారు. రైతు లు పండించిన వరి పంటకు ఈ నియోజక వర్గంలో నాలుగు పసలకు గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోళ్ల ద్వారా మిల్లర్లు తీసుకోవడం జరిగింది అన్నారు. గత వేసవికాలంలో రైతుల పంటలు ఎండకుండా ఎస్సారెస్పీ కాలువలను బాగు చేయించి ఆయకట్టు చివరి ప్రాంతాలకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా, హుస్సేన్ మియా వాగు ద్వారా సాగునీరు అందించి రైతుల పంటలను కాపాడాను అన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేనసదయ్య, క కలవేన రమేష్, వెల్తురు రమేష్, బంగారు రమేష్, మాదాసు సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాములు ను తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసిన పోలీసులు

## నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు -ఎస్సై వెంకటేష్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 4 అక్షర న్యూస్:**
నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేష్ అన్నారు. గత నెల 30న కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన ఇనుగాల రాములు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్ పై తన భూమిని ఇతర వ్యక్తులకు మార్పిడి చేశారని ప్లే కార్డు పట్టుకొని నిరసన వ్యక్తం చేశాడు. మాపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ మాజీ సర్పంచ్ మాదాసు సతీష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు రాములు చేసిన ఆరోపణలో ఎలాంటి ఆధారాలు లభించలేదని ఎస్ఐ తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇతర వ్యక్తులకు పరువు నష్టం కలిగే విధంగా ప్రవర్తించిన ఇనిగాల రాములు ను గురువారం తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జగదీశ్వర్ రావు ముందు బైండ్ ఓవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరిష్టం వచ్చినట్లు వారు ఎలాంటి ఆధారాలు లేకుండా వేరే వ్యక్తుల పరువు నష్టం కలిగించే విధంగా ప్రవర్తించిన, ప్రోత్సహించిన వారితో పాటు, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 4 అక్షరం న్యూస్బీ**
వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గురువారం రోజున పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 61 అడుగుల భారీ మట్టి గణపతిని అలాగే పట్టణంలోని టీచర్స్ కాలని, భూంనగర్, ఆర్యవైశ్య భవనం, స్వర్ణకార సంఘం, తిలక్ నగర్, జ్యోతినగర్, సుభాష్ నగర్, శ్రీ చైత్యన కాలని, రంగంపల్లి మరియు పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను దానికి ఎమ్మెల్యే విజయ రమణారావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వహకులు గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారీ మట్టి గణపతి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



## పలు మండపల్లో అన్నసంతర్పణలో కార్యక్రమల్లో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**
వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గురువారం రోజున పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 61 అడుగుల భారీ మట్టి గణపతిని అలాగే పట్టణంలోని టీచర్స్ కాలని, భూంనగర్, ఆర్యవైశ్య భవనం, స్వర్ణకార సంఘం, తిలక్ నగర్, జ్యోతినగర్, సుభాష్ నగర్, చైత్యన కాలని, రంగంపల్లి మరియు పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డీంచారు ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే విజయరమణ రావుని ఘనంగా శాలువాలతో సత్కరించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు మహిళలు భక్తులు మరియు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు

# సన్ షైన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 4 అక్షరం న్యూస్:**
మండలంలోని పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ పాఠశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ తరగతి గదుల్లోకి వెళ్లి పాఠాలు చెప్పి తమ ప్రత్యేకతను చూపించారు. చిన్నారులు సంతోషంతో, ఉత్సాహంతో కార్యక్రమాలలో పాల్గొని పాఠశాల ఆవరణను సందడిమయం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల విద్యాశాఖ అధికారి మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే మాటలు, పాఠాలను శ్రద్ధగా విని, వాటిని జీవితంలో ఆచరించాలనీ కోరారు. విద్య అనే వెలుగుతోనే మన భవిష్యత్తు ప్రకాశిస్తుంది అని తెలిపారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, కృషి ప్రతి విద్యార్థిలో ఉండాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం పాటిస్తేనే మీరు మంచి పౌరులుగా ఎదగగలరు" అని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మరియు ఉపాధ్యాయుల బృందం కలిసి ఎంఈఓ మహేష్ ను సన్మానించి అభినందనలు తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు. వారు ప్రతిరోజూ ఎంతో శ్రమిస్తూ తమ జీవితంలోని అమూల్యమైన సమయాన్ని విద్యార్థుల కోసం ఇస్తున్నారు అని తెలిపారు. ఉపాధ్యాయుల పాఠాలు శ్రద్ధగా విని, సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివితేనే మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరు అని తెలిపారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల కృషిని గుర్తించాలి" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పిల్లలందరూ తమ ఒక్క తరగతి క్లాస్ టీచర్ ను సన్మానించారు. ఈ వేడుకలో కరస్పాండెంట్ సయ్యద్ నసీర్, ఉపాధ్యాయులు నిహారిక, మమత, అంజుమ్, జెస్సి, సుప్రియ, సుమలత, అభిలాష, మహాలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిటి రోడ్ల నిర్మాణానికి 11.27 కోట్లతో శ్రీకారం

## ...గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పెద్దపల్లి నియోజకవర్గానికి నిధులు మంజూరు

## ..కాంగ్రెస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

TRIBAL WELFARE DEPARTMENT – Providing BT roads connectivity to un-connected ST habitations - Administrative Sanction for an amount of Rs.297.22 Crore - Accorded.

TRIBAL WELFARE (Bud.&Edn.) DEPARTMENT

G.O.Rt.No.241 Dated: 30.08.2025.
Read:

From the Superintending Engineer, O/o Chief Engineer, TW, Hyderabad, Letter No.AEE1/ DEE1/Road Action Plan/2024-25, Dt.04.02.2025 & dt.18.08.2025
***

ORDER:

In letter read above, the Superintending Engineer (TW), O/o Chief Engineer, TW, TG, Hyderabad has requested the Government for sanction of (139) BT road works with an amount of Rs. 297.22 Crore (Rupees Two hundred Ninety Seven Crores Twenty Two lakhs only) under BT Roads to ST Habitations.

2. Government, after careful examination of the matter, hereby accord administrative sanction for providing (139) Road works with an amount of Rs. 297.22 Crore (Rupees Two hundred Ninety Seven Crores Twenty Two lakhs only) under BT Roads to ST Habitations. The work shall be executed by the Tribal Welfare Engineering Department. The work-wise details are shown in annexure appended to this order.

3. The expenditure sanctioned in Para-(2) above shall be met from the HoA: BT Roads to ST Habitations - 4225-02-800-25-16-530/531.

4. The O/o Chief Engineer, Tribal Welfare, Hyderabad, before grounding the works, shall verify for confirmation that the works sanctioned in Para-(2) above are not already sanctioned/ grounded/semi-finished, under any other grants or by any other department. Any discrepancy noticed should be brought to the notice of the Government immediately. If such work as sanctioned in this G.O are already grounded etc., it may be deemed to have been cancelled automatically and same be informed to the Government immediately for taking further necessary action. Any deviation from the above instructions will be dealt with severely. The works shall be taken-up, as per the rules in force.

5. The O/o Chief Engineer, Tribal Welfare, Hyderabad shall take further necessary action accordingly in the matter.

6. This order issues with the concurrence of Finance (STSDF) Department vide their U.O. No.3151121-8/75/STSDF/2025, dated 20.06.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.V.S.ALAGU VARSINI
SECRETARY TO GOVERNMENT (FAC)

To
The O/o Chief Engineer, Tribal Welfare, Hyderabad
The Director of Works & Accounts, Telangana State, Hyderabad.
The Accountant General, T.S., Hyderabad.
Copy to:-
The PS to the Hon'ble Minister(TW).
The PS to OSD to Chief Minister.
The PS to Special Chief Secretary, Finance Department
The PA to Secretary to Government (TW).
The Finance (STSDF) Department.
SF/SC

//FORWARDED:: BY ORDER//

SECTION OFFICER

పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం నుండి పెద్దరాతుపల్లి చెంచులవాడ మీదుగా 10 కోట్ల రూపాయలతో మరియు ఎలిగేడు మండలం సర్నాపూర్ శివాలయం నుండి రాములపల్లి వరకు 1.27 కోట్ల రూపాయలతో నూతన బి.టి రోడ్ల నిర్మాణాలకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఒక ప్రకటనలో తెలిపారు కాంగ్రెస్ పార్టీ సర్కారుతోనే అభివృధి మరియు సంక్షేమం నడుస్తుందని అలాగే పెద్దపల్లి నియోజకవర్గానికి 11.27 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు కృతజ్ఞతలు తెలిపారు నూతన బి.టి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేపించినందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకి పెద్దపల్లి నియోజకవర్గ మండలాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలం మారేడుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జానకీ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనానికి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు

## వైద్య సిబ్బంది కొరత లేకుండా నైట్ డ్యూటీలు

## శిబిరాలలో తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**
వినాయక నిమజ్జనానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ వి. వాణిశ్రీ, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి మరియు ప్రోగ్రాం అధికారులు దృశ్యమాధ్యం విర్చువల్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో గణేష్ నిమజ్జనం సంసిద్ధత మరియు వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భగా మాట్లాడుతూ రామగుండంలో గోదావరిఖని బ్రిడ్జ్ మరియు గోదావరిఖని చౌరస్తా అంతర్గాం మండలంలో గోలివాడ, పెద్దపల్లిలో ఎల్లమ్మ చెరువు సుల్తానాబాద్, మంథని ల యందు వైద్య ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసుటకు సిబ్బందికి డ్యూటీలు వేయడం జరిగినది అని అన్నారు సంబంధిత వైద్యాధికారులు ఈ శిబిరం లలో తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులు వారి వారి కార్యక్రమాలను సమీక్షించి మెరుగు పరచడానికి సూచనలు చేశారు అన్ని జ్వరం కేసులకు డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు చేయాలని అందులో పాజిటివ్ వచ్చిన వారి శాంపిల్స్ ను ఏలీసా టెస్ట్ కొరకు టి -హబ్ కు పంపించి, నిర్ధారించిన తరువాతా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసు నిర్ధారణ అయిన ఇంటి చుట్టు ప్రక్కల 50 ఇండ్లలో ఫీవర్ సర్వే చేయాలని లార్వా బ్రీడింగ్ సోర్సెస్ గుర్తించి తొలగించాలని అని అన్నారు. దోమలు పెరగకుండా కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. బి.శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్ మరియు వైద్య అధికారులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని
# 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 4/ అక్షరం న్యూస్**

:-మన దేశ రెండవ రాష్ట్రపతి మరియు గొప్ప విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని, విద్యారంగంలో ఉపాధ్యాయులు చేసే నిస్వార్థ సేవలను, అంకితభావాన్ని గౌరవించుకోవడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం కేసముద్రం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల విద్యాశాఖాధికారి శ్రీ కాలేరు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అంకితభావం కృషికి కృతజ్ఞతలు తెలియ జేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం, ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ విద్యార్థులకు జ్ఞానాన్ని పంచే గురువుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అద్భుతమైన కృషికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. విద్యార్థులను జ్ఞానవం తులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అమూల్యమైనది. వారు అందించే మార్గదర్శకత్వం, బోధన, ప్రోత్సాహం విద్యార్థుల భవిష్యత్తును రూపుదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఉపాధ్యాయులు తమ జీవితాలను విద్యార్థుల అభివృద్ధికి అంకితం చేస్తారు. వారి అద్భుతమైన కృషిని స్మరించుకుంటూ వారి పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



**ఉత్తమ ఉపాధ్యాయులు:-**

1 బందెల రాజు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కేసముద్రం స్టేషన్
2) బద్దెపురి అంజయ్య, స్కూల్ అసిస్టెంట్ పెనుగొండ హైస్కూల్
3) చీకటి వెంకట్రాం నర్సయ్య, స్కూల్ అసిస్టెంట్ కేసముద్రం విలేజ్ హైస్కూల్
4) గుంటి కుమార స్వామి, స్కూల్ అసిస్టెంట్ కేసముద్రం స్టేషన్
5) గుడిబోయిన గోపికృష్ణ, స్కూల్ అసిస్టెంట్ తాళ్ల పూసపల్లి హైస్కూల్
6) మాంకాలి యాకాంబరం, స్కూల్ అసిస్టెంట్ కల్వల హైస్కూల్
7) షేక్ మునీర్ అహ్మద్, ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం. భవాని గడ్డ తండా
8) పోతుగంటి సరిత, ఎస్జీటీ ఎంపీయూపీఎస్ రంగాపురం
9) జె సువర్ణ, ఎస్జీటీ ఎంపీపీఎస్ మానసింగ్ తండా
10) జయ్యారపు స్వప్న, ఎస్జిటి ఎంపీపీఎస్ ఎస్టీ కాలనీ
11) తాళ్లపెల్లి రమేష్, ఎస్జీటీ ఎంపీపీఎస్ చైతన్య నగర్
12) కడుదుల శ్రీధర్, ఎస్జిటి ఎంపీపీఎస్ చంద్రు తండా, వెంకటగిరి
13) సింగారపు ఉపేందర్, ఎస్జీటీ ఎంపీపీఎస్ మాతృతండా
14) శివంగారి సురేందర్, ఎస్జీటీ ఎంపీపీఎస్ ముత్యాలమ్మ తండా, మహమూద్ పట్నం
15) నలబోల రేవతి, ఎస్జిటి ఎంపీపీఎస్ దన్నసరి
16) బానోత్ హరికిషన్, ఎంపీపీఎస్ కాట్రపల్లి
17) అయిత ప్రణీత, ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్
18) సి.హెచ్ స్వరూప, ఎస్జీటీ ఎంపీపీఎస్ కల్వల
19) తమ్మె శ్రీనివాస్, ఎస్జిటి ఎంపీపీఎస్ క్యాంపు తండా
20) వెన్ను బిక్షపతి కంప్యూటర్ ఆపరేటర్, ఎం.ఆర్.సి కేసముద్రం
21) చీర మురళి, సిఆర్పి, ఉప్పరపల్లి కాంప్లెక్స్

ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, కోట కనకయ్య, బండారు నరేందర్, కె చంద్రశేఖర్, వి రాజశేఖర్, మరియు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్ రెడ్డి, కీర్తి నాగయ్య, భద్రు నాయక్, గుండు సురేందర్, నరసింహా రాజు. భూక్య శ్రీను, వోమ సంతోష్, మండల రాజు, కె.శ్రీశైలం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికై జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**చిలుక శంకర్. జిల్లా ప్రధాన కార్యదర్శి పి సి కె ఎస్ (ఐ ఎఫ్ టీ యు)**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం.ఎన్ టి పి సి సోలార్ ప్లాంట్ వద్ద పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం(ఐఎఫ్ టి యు) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఐ ఎఫ్ టి యు. రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టీ యు) జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్.లి మాట్లాడుతూ... రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ,ప్రైవేటు విభాగాల్లో ప్రధానంగా ఎన్టిపిసి లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులతో పాటు స్కీమ్ వర్కర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐ ఎఫ్ టీ యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7న రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సు ఉద్దేశం. కనీస వేతనం 26,000గా నిర్ణయించి అమలు చేయాలని సీలింగ్ విధానాన్ని ఎత్తివేయాలని ఎన్ టీ పీ సీ. తో సహా అన్ని ప్రభుత్వ రంగాల్లోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి వారిని పెర్మనెంట్ చేస్తూ కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పని స్థలాలు రక్షణ కల్పించాలని 8.గంటల పని దినాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ. ఆధ్వర్యంలో సెప్టెంబర్. 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సులో అన్ని రంగాల కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులు, స్కీం కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు గుండు రాజయ్య , జీ సురేష్,రమేష్,బి శివాజీ, తిరుపతి, బాలాజీ, సిహెచ్ శ్రీనివాస్, పల్లా రమేష్,పొ న్నాల శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, ఏ రాజ్ తో పాటు 70 మంది. కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ ధాత్రి రైతు సేవ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ దంపతులు**



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 4/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో శ్రీ ధాత్రి రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. పెద్ద మొత్తంలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్య. ఉమ మురళి నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఓబీసీసెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్, టీపీసీసీ మాజీ సభ్యులు దసురు నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, బండారు వెంకన్న మాజీ సింగిల్ విండో చైర్మన్, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, పోలేపాక నాగరాజు, తరాల వీరేష్ యాదవ్, ముదిగిరి సాంబయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అయూబ్ ఖాన్, యాదగిరి, రైతు సంఘం అధ్యక్షుడు సామ.ప్రభాకర్, మండల ఉపాధ్యక్షుడు కల్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, లింగాల నేతాజీ, కొడారి నాగేంద్రబాబు, కాసు సతీష్, పాల్గొన్నారు

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది..

**- బ్రహ్మకుమారి కల్పన**

**- బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం**

**- పలువురు ఉపాధ్యాయులకు సన్మానం**




కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని బ్రహ్మకుమారి కల్పనా అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని బ్రహ్మకుమారి సెంటర్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిలు కల్పన, శ్రీవాణి మాట్లాడుతూ.. సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువుకే స్థానం ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను బ్రాహ్మ తో పోల్చారని, గురువు విద్యార్థుల్లో చెడు ఆలోచనలను తొలగించి వారిని సన్మార్గంలో నడిపించే విధంగా కృషి చేయాలన్నారు. బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో విలువలను పెంపొందిస్తూ ఆలోచన విధానాల్లో మార్పు వచ్చే విధంగా ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రపంచంలో శాంతిని నెలకొల్పడం కోసం బ్రహ్మకుమారిస్ సంస్థ ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు.సమాజంలో ఉపాధ్యాయులు ఒక మార్పు తీసుకురావాలి. ఉపాధ్యాయులు సమాజంలో ఒక మార్పు తీసుకువచ్చి నూతన సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఎన్నో నైతిక చర్యలు చూస్తున్నామని, వాటిని అరికట్టేందుకు పాఠశాల నుండే బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో మెడిటేషన్ కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక భావన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కృషిలో ఉపాధ్యాయులు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు.విద్యార్థులకు ఆధ్యాత్మిక అంశాలు బోధించాలి..ఉపాధ్యాయులు విద్యార్థులుకు పాఠ్యాంశాలతో పాటు కొంత ఆధ్యాత్మిక అంశాలను బోధించాలని కోరారు. సబ్జెక్టు లే కాదు జివితా పాఠాలు కూడా బోధించాలన్నారు. టీచర్ ఒక నిచ్చన లాంటి వారని, విద్యార్థుల ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తారన్నారు. ఉపాధ్యాయులందరూ చిరునవ్వుతో విద్యార్థులకు ఒక హ్యూమన్ టచ్.. హ్యూమన్ కేర్ అనేది ఇస్తే దాంతో పిల్లలు చాలా మోటివేట్ అవుతారన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంతో బోధిస్తూ వారిని అభినందిస్తే ఎంతో ఆనందంగా ఉంటారన్నారు. ఈ పద్ధతి ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గంలో ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులను అంగన్వాడి టీచర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సెంటర్ ఇంచార్జ్ శ్రీ వాణి, ఈశ్వరయ్య, రాజయ్య, జ్యోతి రాణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 4/అక్షరం న్యూస్ :**

-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రాజు అధ్యక్షత వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలు,వారి మార్గదర్శకత్వం విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఎంత ముఖ్యమో విద్యార్థులు తమ ప్రసంగాలలో ప్రస్తావించారు. ఉపాధ్యాయ వృత్తి సమాజానికి దారిదీపమని వారు చూపిన మార్గం విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని వక్తలు అన్నారు. ప్రిన్సిపాల్ డా. డి. రాజు మాట్లాడుతూ, "ఉపాధ్యాయ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, విద్యార్థులు తమ గురువుల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేసే రోజు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ప్రతి ఒక్కరి జీవితంలో శాశ్వతమైన వెలుగును నింపుతుంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, చింతేటి మైసయ్య, గడిదెల రాజు, యాదగిరి , సోమ ప్రవీణ్, మహమ్మద్ మున్ని, జి. రమేష్,ఎస్ రవి,బి. మంజుల, కె.రమాదేవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 09న జాబ్ మేళా నిర్వహణ

**.... జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కరీంనగర్ లోని లోని మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 09న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కరీంనగర్ లో అడ్మినిస్ట్రేటివ్ వింగ్, సేల్స్ వింగ్ ప్రొడక్షన్ వింగ్, క్వాలిటీ కంట్రోల్ వింగ్ లో పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు పదవ తరగతి, ఇంటర్ , డిగ్రీ, జిఎన్ఎం, బీటెక్ ఎంబీఏ ఐటిఐ డిప్లమా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 44 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 09న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9493472412, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## పలు గణపతి పూజలలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు



**మహబూబాబాద్ /కేసముద్రం/సెప్టెంబర్ 4/అక్షరం న్యూస్:-**

కేసముద్రం మండలం చంద్రు తండా గ్రామ పంచాయతీకి చెందిన న్యూ శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుడు, అదేవిధంగా కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో ఏర్పాటుచేసిన శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వక్రతుండుని వద్దకు భక్తుల ఆహ్వానం మేరకు ఆయా వినాయకుల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ నాపై అభిమానంతో మీరు నన్ను ఆహ్వానించి గణపతి పూజలో పాల్గొనేలా నాకు అదృష్టం కల్పించిన మీకు మీ గ్రామా ప్రజలకు ఆ గణనాధుని ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల భక్తులు మాట్లాడుతూ మేము పిలవగానే మాపై ప్రేమతో వచ్చి విగ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు మీకు మీ కుటుంబానికి నిండు నూరేళ్లు ఉంటాయని కోరుకుంటూ సమ్మి గౌడ్ కు శాలువాతో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో లింగాల నర్సయ్య, వనజ, ఎర్రం శెట్టి మల్లేశం, ఎర్రం%ఎ%వెంకన్న,లింగాల ప్రశాంతి,సురేష్ నిఖిల్ అఖిల్,కోటేశ్వరరావు, మనోజ్ కుమార్, లకావత్ సూక్య,బానోత్ లాలు, భూక్యా శ్రీనివాస్ నాయక్,బానోత్ అమీలాల్,బానోత్ రాజు, భానోత్ అశోక్, మాలోత్ భాస్కర్, లకావత్ మనోజ్, మాలోత్ బాలు, లకావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 4 /అక్షరం న్యూస్ :-**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా కేసముద్రం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులే స్వయంగా పూలమాలలు తెచ్చి తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాథ్,ఉపాధ్యాయులు గుండు సురేందర్,వెలమాల భాస్కర్,వీసం నర్సయ్య అప్పాల నాగరాజులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయుల సేవలను స్మరిస్తూ విద్యార్థులు ఉపన్యాసించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్నా హరినాథ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శ ఉపాధ్యాయుడని, అతని సేవలను గుర్తించిన విద్యార్థులు రాధాకృష్ణ గారి బదిలీ సందర్భంలో అతనిని బండిపై ఎక్కించుకొని వాళ్లే స్వయంగా లాక్కుంటూ తీసుకెళ్లి తన అభిమానాన్ని చాటుకున్నారని వివరించారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తిత్వం గల రాధాకృష్ణ వలే ఉపాధ్యాయులు కూడా ఆదర్శంగా పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

## బిజెపి జిల్లా నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 4/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మున్సిపాలిటీలోబిజేపి మండల శాఖ అద్వర్యంలో గురువారం మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరాచారి అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశం లో మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు నేతృత్వంలో శాంతియుతంగా వెళ్లి జిల్లా కలెక్టర్ ను కల్సి వినతి పత్రం ఇచ్చిన బీజేపి జిల్లా నాయకులపై కాంగ్రేస్ ప్రభుత్వ ప్రోద్బలం తో మానుకోట పోలీసులు అక్రమ కేసులు పెట్టడాన్ని కేసముద్రం బీజేపీ మండల శాఖ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. బిజెపి నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు కొండపల్లి మహేందర్ రెడ్డి ,నాగరాబోయిన చంద్రకళ,కార్యదర్శి జాటోత్ నరేష్ ,మాల్యాల రాములు,పూర్ణకంటి భాస్కర్,బండి వెంకన్న ,శ్రీను ,రమేష్ నాయక్ ,సురేష్ నాయక్ ,మంగా వెంకన్న,భుక్య విజయ్, జంగిటి అనిల్ ,సింగంశెట్టి మధుకర్,పరకాల మురళీ మైనారిటీ మోర్చా నాయకుడు ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలూ... ఆర్థిక విజయోస్తు



విజయ దశమి.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ పండగ. ఆర్థికంగా మనం చేస్తున్న తప్పులను సరి దిద్దుకొని, ఉన్నత స్థాయికి చేరేందుకు ఏం చేయాలన్నది తెలుసుకునేందుకు ఇంతకన్నా మంచి తరుణం ఏముంటుంది?అందుకే, ఆర్థికంగా మహిళలు విజయం సాధించేందుకు పాటించాల్సిన సూత్రాలేమిటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి? చూద్దాం.మహిళలకు సహజంగానే అనేక పనుల్లో నైపుణ్యం ఉంటుంది. ఆర్థిక వనరుల నిర్వహణ వారికి కొత్తేమీ కాదు. నిపుణులు, వ్యవస్థాపకులు, గృహిణులు ఎవరైనా సరే.. వారు సంపాదన, ఖర్చు, పొదుపు–పెట్టుబడుల వంటి నిర్ణయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. కొంతమంది ఇప్పటికీ చిన్న చిన్న సందేహాలతో ఆర్థిక నిర్ణయాలు తీసుకునే బాధ్యతను వేరే వారికి అప్పగిస్తుంటారు. ఈ పరిస్థితి రాకుండా మహిళలు తమ ఆర్థిక స్వేచ్ఛను కాపాడుకునేందుకు పాటించాల్సిన తొమ్మిది కీలక అంశాలను ఇక్కడ తెలుసుకుందాం.సరైన దృష్టితో..పెట్టుబడి అంటే రాబడిని పెంచాలి. నష్టాలను తగ్గించాలి. మదుపు చేసినప్పుడు సహనంతో ఎదురుచూడాలి. మార్కెట్ పరిస్థితులను మనం శాసించలేం. కానీ, మార్కెట్లో పెట్టుబడి అవకాశాలను ఎలా వినియోగించుకోవాలి అనేది నేర్చుకోవచ్చు. అందుబాటులో ఉన్న పథకాలను సరైన దృష్టితో చూడాలి. మీ ఆర్థిక స్థితి, సామర్థ్యం, నష్టభయాన్ని భరించే శక్తి, ఆంకాంక్షలకు అనుగుణంగా పెట్టుబడి పథకాలను ఎంచుకోవాలి. కొంతమంది స్నేహితులు, బంధువులు చెప్పిన మాటలు విని తమకు ఏమాత్రం అవగాహన లేని పథకాలను ఎంచుకుంటారు. నష్టపోయి తర్వాత ఆయా పథకాలను నిందిస్తారు. ఇది సరికాదు.భావోద్వేగాలకు దూరంగా..పొదుపు, పెట్టుబడి విషయంలో సరైన అవగాహన ఉన్నప్పుడే ఆర్థికంగా విజయం సాధించగలం. నిర్లక్ష్యంగా మదుపు చేసినప్పుడు ఒక వ్యక్తి ఆర్థిక వినాశనానికి దారి తీస్తుంది. ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆర్థిక విజ్ఞానం ప్రతి ఒక్కరికీ అవసరం. స్వల్పకాలంలోనే అధిక రాబడినిస్తామంటూ చెప్పే మోసపూరిత పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దు. ఇది ఎంతో ప్రమాదకరం. ఎవరు ఏమి చెప్పినా, భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాలి. వాస్తవాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి.నిధిని విస్మరించొద్దు..ఎప్పుడు ఏ అనిశ్చితి మన ముందుకు వస్తుందో చెప్పలేం. అందుకే, అత్యవసర నిధి ఎంతో అవసరం. మీ ఆదాయం, ఖర్చులు, రుణ వాయిదాలు, ఇతర అవసరాలను ఒకసారి లెక్కించుకోండి. అవసరమైనప్పుడు వేగంగా నగదును తీసుకునేందుకు వీలుగా ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలి. స్వల్పకాలిక వ్యవధితో ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో జమ చేయడం మంచిది. మీ పేరుపై ప్రత్యేకంగా పొదుపు ఖాతా ప్రారంభించి, కేవలం అత్యవసర నిధి మాత్రమే అందులో ఉండేలా చూసుకోండి.సాధారణంగా బీమా పాలసీలంటే అన్నీ పురుషులకే అన్నట్లు భావిస్తారు. ఇది పొరపాటు. ఉద్యోగం చేస్తున్నా, గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా బీమా పాలసీ ఉండాల్సిందే. ఇది జీవితంలో అస్థిరత నుంచి మిమ్మల్ని కాపాడుతుంది. జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలు రెండూ మీ ఆర్థిక ప్రణాళికలో తప్పనిసరిగా ఉండేలా చూసుకోండి. అత్యవసర నిధి ఉంది కదా.. బీమా ఎందుకు అనే ధోరణి సరికాదు. ఈ రెండూ వేర్వేరు అని గుర్తించండి.లక్ష్యాలను నిర్ణయించుకోండి..మీ అత్యవసర నిధి, బీమా అవసరాలు తీరిన తర్వాత.. పెట్టుబడి పెట్టాలనుకుంటున్న మిగులు మొత్తం ఎంతన్నది చూసుకోవాలి. ఇందులో నుంచి స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలేమిటో నిర్ణయించుకోవాలి. అప్పుడే సరైన పథకాల్లో మదుపు చేయగలరు. ఈక్విటీల్లో దీర్ఘకాలం కోసం పెట్టుబడి పెట్టాలి. ఇందులోనూ స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ వంటి షేర్లను ఎంచుకోవచ్చు. నేరుగా షేర్లలో మదుపు చేసినప్పుడు నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి, ప్రత్యామ్నాయంగా ఈక్విటీ డైవర్సిఫైడ్ మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలి. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు, స్థిర ఆదాయాన్నిచ్చే పథకాలనూ ఎంచుకోవాలి. స్వల్పకాలం కోసం బ్యాంకుల్లో రికరింగ్ డిపాజిట్లను ఎంచుకోవడం మంచిది.మిశ్రమ పథకాల్లో...మొత్తం పెట్టుబడిని ఒకే పథకానికి కేటాయించడం చాలామంది చేసే పొరపాటు. కేవలం బంగారం మాత్రమే కొంటాం అనుకుంటారు కొందరు. బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తూ వెళ్తారు మరికొందరు. ఇలా ఒకే పథకాన్ని నమ్ముకోవడం ఎప్పుడూ మంచిది కాదు. కొంత నష్టభయం ఉన్నా అధిక రాబడినిచ్చే ఈక్విటీ ఆధారిత పథకాలు, సురక్షితంగా ఉండే డిపాజిట్లు, బంగారం, డెట్ ఆధారిత పథకాలు పోర్ట్‌ఫోలియోలో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి. అప్పుడే దీర్ఘకాలంలో అవి మీ ఆర్థిక విజయ సాధనకు తోడ్పడతాయి.ఖర్చులను తట్టుకునేలా..పెట్టుబడులు ఎప్పుడూ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉండాలి. ఆదాయం లేని రోజున అవి మీకు భరోసాను కల్పించాలి. రాజకీయ అనిశ్చితి, వడ్డీ రేట్ల హెచ్చుతగ్గులు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఇలా ఎన్నో అంశాలు మీ పెట్టుబడులను ప్రభావితం చేస్తాయి. వీటన్నింటినీ తట్టుకుంటూ స్థిరంగా మీ పెట్టుబడులు వృద్ధి చెందేలా చూసుకోవాలి. దీనికి ఈక్విటీలు ఒక మార్గం అని చెప్పొచ్చు. క్రమశిక్షణతో చేసే క్రమానుగత పెట్టుబడులు సంపదను సృష్టించడంలో మీకు సహాయం చేస్తాయి.లెక్క వేసుకుంటూ..ఏది ఎంత మేరకు అవసరం అనేది ముందే నిర్ణయించుకోవాలి. గతంలో చేసిన పొరపాట్లు ఏమున్నాయి, వాటిని ఎలా సరిదిద్దుకోవాలో చూసుకోవాలి. ఖర్చులు తగ్గించుకుంటూ.. పెట్టుబడులు పెంచేందుకు ఏ మార్గాలు అనుసరించాలి అనేది తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పటికే చేస్తున్న పెట్టుబడులు మీ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయా, మార్పులు చేర్పులు అవవసరమా చూసుకోవాలి.

**సలహా తీసుకోండి**

ప్రస్తుతం ఆర్థిక విషయాలను అర్థం చేసుకునేందుకు ఎన్నో మార్గాలున్నాయి. పలు బ్యాంకులు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు మహిళల కోసం ప్రత్యేకంగా సలహా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఆన్‌లైన్‌లోనూ మహిళలకు ఆర్థిక నిపుణుల సహాయం ఉచితంగానే అందుతోంది. వీటిలో నమ్మకమైన వాటిని ఎంచుకోవాలి. సొంతంగా పరిశోధన చేయడం తప్పనిసరి అని మర్చిపోకండి. ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలి. సరైన నిర్ణయం తీసుకోవడం, దాన్ని వెంటనే ఆచరణలో పెట్టడం.. ఈ సూత్రాలు పాటిస్తే చాలు.. ఆర్థికంగా విజయం సాధించడం పెద్ద కష్టమేమీ కాదు.




## ఫ్లిప్‌కార్ట్ నుంచి మరో సేల్..

## ఈ కార్డులపై డిస్కౌంట్స్




ప్రముఖ ఇ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ మరోసేల్‌కు సిద్ధమైంది. ఇటీవల బిగ్ బిలియన్ డేస్ పేరుతో అతిపెద్ద సేల్ నిర్వహించిన ఆ సంస్థ..దసరా సందర్భంగా 'బిగ్ దసరా సేల్'ను నిర్వహిస్తోంది. 22వ తేదీ నుంచి 29 వరకు మొత్తం 8 రోజుల పాటు ఈ సేల్ జరగనుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ మెంబర్లకు ఒక రోజు ముందే ఈ సేల్ అందుబాటులోకి రానుంది.బిగ్ దసరా సేల్‌లో భాగంగా కోటక్, ఆర్‌బీఎల్, ఎస్‌బీఐ కార్డు హోల్డర్లకు 10 శాతం డిస్కౌంట్ అందిస్తున్నారు. ఐసీఐసీఐ కార్డు డెబిట్/క్రెడిట్ కార్డులపైనా ప్లస్ మెంబర్లకు 10 శాతం డిస్కౌంట్ లభిస్తుంది. అయితే, 21వ తేదీ ఒక్కరోజు మాత్రమే. సూపర్ కాయిన్ల ద్వారా 5 శాతం అదనపు డిస్కౌంట్ పొందొచ్చని ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది. దీని తర్వాత ఫ్లిప్‌కార్ట్ దీపావళికి ముందు మరో సేల్ నిర్వహించనుంది.ఇక ఆఫర్ల విషయానికొస్తే.. స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, గృహోపకరణాలు, దుస్తులపై ఆఫర్లు ఇస్తున్నట్లు ఫ్లిప్‌కార్ట్ పేర్కొంది. ఇప్పటికే కొన్ని స్మార్ట్‌ఫోన్లపై డీల్స్ ప్రకటించింది. మోటోరొలా ఎడ్జ్ 40, ఒప్పో రెనో 10 5జీ, గూగుల్ పిక్సెల్ 7ఏ, శాంసంగ్ ఎస్ 22 5జీ, పోకో ఎఫ్5, వివో టీ2 ప్రో వంటి మొబైల్స్‌పై ఆఫర్లు ప్రకటించింది. ఐఫోన్ 14 సహా పలు మొబైల్స్‌పై త్వరలో ఆఫర్లను రివీల్ చేయనుంది. బిగ్ బిలియన్ డేస్ సేల్ ధరలే ఇంచుమించు ఉండనున్నాయి. బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో ఆఫర్లు మిస్ అయిన వారు ఈ సేల్‌లో పాల్గొనొచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## చిన్నారుల దుస్తులు కొనేముందు..!

ద

దుస్తుల నుంచి ఆడుకునే బొమ్మల వరకూ పిల్లలకు సంబంధించిన ప్రతిదానిలోనూ రసాయనాల జాడ కనిపిస్తోంది. ఈతరం అమ్మల్ని ఇది కంగారు పెట్టే విషయమే!అందుకే సేంద్రియ దుస్తులవైపు మళ్లుతున్నారు. మరవి నిజంగానే రసాయనాల్లేనివేనా? చాలా వస్త్ర సంస్థల ప్యాకేజింగ్‌లపై 'గ్రీన్', 'సస్టెయినబిలిటీ', 'ఎకోఫ్రెండ్లీ' లోగోలు కనిపిస్తుంటాయి. వాళ్లు చెప్పినంత మాత్రాన నమ్మేసి కొనేయకండి. సంస్థ వెబ్‌సైట్‌లోకి వెళ్లి లోతుగా పరిశోధించండి. రుజువు చేసే సర్టిఫికేషన్లు ఏమైనా ఉన్నాయేమో చూశాకే నిర్ణయం తీసుకోండి. దుస్తులు హాని కలిగించనివి అయితే సరిపోదు. వాటిపై వేసిన డై, రంగులు వంటివీ హాని కలిగించకూడదు. వాటి గురించీ తెలుసుకోండి. చూడటానికి బాగున్నాయనీ కొనేయొద్దు. సంస్థ నమ్మకమైనదా కాదా చెక్ చేసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో వాటి గురించి వెతికినా సరిపోతుంది. ప్రొడక్ట్ కొనేముందు దానిపై రివ్యూలను ఓసారి చూసుకోండి. బంధువులు, స్నేహితుల అభిప్రాయాలను తెలుసుకుంటే వారి అనుభవం ఉపయోగపడుతుంది. చిన్నపిల్లలవి చూడటానికి బాగుంటే సరిపోదు. సౌకర్యంగానూ ఉండాలి. అందుకే ఎక్కువమంది ఎంపిక కాటన్ అవుతుంది. అయితే సేంద్రియ దుస్తులకొచ్చేసరికి అవి ఉత్పత్తి తక్కువ. దీంతో సహజంగానే ఖరీదు ఉంటాయి. సర్టిఫికేషన్ ఖర్చులు అదనం. తక్కువ ఖర్చు అనగానే నమ్మేయకండి. చాలావరకూ ఇలాంటి సంస్థలు వస్త్రతయారీ నుంచి దుస్తులు రూపొందే విధానం వరకూ ప్రతి దశ గురించీ వెబ్‌సైట్‌లో ఉంచుతాయి. వాటిని పరిశీలించి కొనడం ఉత్తమం.



## కాఫీ తాగితే ఏమవుతుందో



ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మన చేతులను ఆక్రమించేది కాఫీ. ఒక కప్పు కాఫీ లేకుండా మీ రోజును ప్రారంభించడం కష్టమని మీరు భావిస్తున్నారా? రోజంతా రిఫ్రెష్‌గా ఉండేందుకు కాఫీ సహాయపడుతుంది. ఇది మైకము మరియు బద్ధకాన్ని ప్రేరేపించినప్పుడు, ఇది మీకు చాలా అవసరమైన పానీయం. కానీ మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, విషయాలు మీకు ఒకే విధంగా ఉండకపోవచ్చు. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవడానికి అనుసరించాల్సిన అంతులేని పరిమితులు ఉన్నాయి.ఒక కప్పు కాఫీ అన్నింటినీ సరిచేయగలదని తిరస్కరించడం లేదు మరియు ఒక కప్పు కాఫీ బరువు, ఒత్తిడి, అలసట మరియు క్యాన్సర్ అవకాశాలను నిర్వహించడంలో సహాయపడుతుందని మద్దతు ఉంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది సురక్షితమేనా? అనేది ప్రశ్న. ఈ కథనాన్ని చదవండి మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ మంచిదా? కాదా? దాని గురించి ఇక్కడ తెలుసుకుందాం.మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ సురక్షితమేనా?మధుమేహ వ్యాధిగ్రస్తులు 'ఏం తినాలి' మరియు 'ఏం తినకూడదు' అనే అంశం చాలా కాలంగా చర్చనీయాంశమైంది. కానీ కాఫీ మరియు టీ వంటి కెఫిన్ పానీయాల విషయానికి వస్తే, మనం తరచుగా హానిని చూడకుండా ఈ సమ్మేళనాల ప్రేమకు లొంగిపోతాము. కానీ మధుమేహం విషయానికి వస్తే, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది, ఇది టైప్ 1 డయాబెటిస్‌కు కారణమవుతుంది లేదా ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించదు, ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. ఇన్సులిన్ ప్రాథమికంగా ప్యాంక్రియాస్ ద్వారా స్రవించే హార్మోన్. ఇది కణాలలోకి చక్కెరను ప్రసరింపజేయడంలో సహాయపడుతుంది, ఇక్కడ అది సమర్థవంతంగా శక్తిగా మార్చబడుతుంది.గుండె వ్యాధి శరీరం తగినంత ఇన్సులిన్ తయారు చేయలేనప్పుడు లేదా సరిగ్గా ఉపయోగించలేనప్పుడు, ఆహారం నుండి గ్రహించిన చక్కెర రక్తంలో పెరుగుతుంది. ఇది అలసట, అధిక మూత్రవిసర్జన మరియు దాహం యొక్క భావాలకు దారితీస్తుంది. అలాగే, దీర్ఘకాలిక మధుమేహం గుండె జబ్బులు, దృష్టి నష్టం మరియు మూత్రపిండాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది.

**కాఫీ మీ చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందా?**

సహజంగా చురుకుదనాన్ని మెరుగుపరచడానికి, బరువును నిర్వహించడానికి మరియు మీకు తక్షణ శక్తిని అందించడానికి కాఫీ తగినంత ఆరోగ్యకరమైనది. మధుమేహం విషయానికొస్తే, కాఫీ రక్తంలో చక్కెర పెరుగుదలకు కారణం కాదు. కానీ చక్కెర, పాలతో చేసిన క్రీమ్, ఐస్ క్రీమ్‌లు లేదా క్రీమ్ చీజ్ వంటి సంకలితాలు కాఫీలోని పోషక విలువలను తగ్గిస్తాయి. ఇది చక్కెర స్థాయిలలో అసమతుల్యత మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగిస్తుంది.అధ్యయనాల ప్రకారం, కాఫీలో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్యం మరియు వ్యాధికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తుంది. అయితే, మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, మీరు కాఫీ మరియు ఇతర కెఫిన్ ఆధారిత పానీయాల తీసుకోవడం మితంగా ఉండేలా చూసుకోండి. ఎందుకంటే ఇది రక్తపోటు స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి**

మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ ప్రభావం గురించి అనేక అధ్యయనాలు ఉన్నాయి. ఒకసారి కాఫీ తాగడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది, అయితే ఇతర పరిశోధనలు చక్కెర మరియు పాలు జోడించకుండా కాఫీ తాగడం వల్ల సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించవచ్చని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ తాగడం యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం.

**ముగింపు గమనిక**

నిజానికి, కొన్ని అధ్యయనాల ప్రకారం, కెఫీన్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని మరియు చివరికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నమ్ముతారు. మార్గదర్శకాల ప్రకారం, మధుమేహం ఉన్న వ్యక్తులు ప్రయోజనాలను పొందేందుకు మరియు సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించడానికి కాఫీని మితంగా తీసుకోవాలి.



# జిల్లాకు మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించాలి

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**



హైదరాబాద్ / సెప్టెంబర్ 4/ అక్షరం న్యూస్ –

జిల్లాకు మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనా రెడ్డిని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనా రెడ్డిని హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్కను బహుకరించారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఉన్న సదుపాయాలతో పాటు మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించడం మూలంగా గిరిజన జిల్లా అయిన భద్రాద్రి జిల్లా నుండి ఎక్కువ మంది క్రీడాకారులు రాష్ట్రానికి, దేశానికి ప్రాతినిధ్యం కల్పించే అవకాశం కలుగుతుందని కోరారు.ప్రతీ జిల్లా కేంద్రంలో 50 ఎకరాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్నటువంటి జాతీయ స్థాయిలో,అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన, ప్రాతినిధ్యం వహించిన వారిని గుర్తించి వారికి ఔట్ స్టార్సింగ్స్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తద్వారా ఎక్కువ మంది క్రీడాకారులు జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందని కోరినట్టు తెలిపారు.

## గణపయ్యకు ఘనంగా వీడ్కోలు



సంగారెడ్డి/రాయికోడ్/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్ :-రాయికోడ్ మండలం ఖాన్ జామల్పూర్ గ్రామంలో గత తొమ్మిది రోజులు ఘనమైన పూజలందుకున్న గణపయ్యకు గురువారం భక్తులు ఘనంగా వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా వినాయకుని వద్ద నిర్వహించిన లడ్డు వేలం పాటలో గ్రామానికి చెందిన చీల పాండురంగారెడ్డి 22222/ రూపాయలకు కైవసం చేసుకున్నారు. తదనంతరం రంగు రంగుల కాగితాలు,పూలు, విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహాన్ని ఉంచి కన్నుల పండువగా శోభయాత్ర నిర్వహించారు.దారి పొడవునా భజనలు,బ్యాండు చప్పుళ్లు, నృత్యాల హోరుతో వైభవంగా సాగిన వినాయక నిమజ్జనంలో అడుగడుగునా గణపయ్యకు భక్తులు నీరాజనం పలికారు. జై గణపతి%ౌ%జై జై గణపతి..,గణపతి బొప్ప మోరియా ఆదాలడ్డూ కాలియా అంటూ భక్తులు, యువకుల నినాదాలు మిన్నంటగా తీన్మార్ డ్యాన్సు లు,ప్రత్యేక డోల్, బ్యాండ్, డప్పుల చప్పుడ్లతో పాటు అతివల కోలాటం, చిన్నారుల కేరింతల నడుమ విఘ్నేశుడిని చెరువులో నిమజ్జనం చేసి 'పోయిరా గణపయ్యా పోయిరా' అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆవుగొండ నరేష్, విలాస్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సిద్ధారెడ్డి, గోపాల్ రెడ్డి, చీలా సంగారెడ్డి, బాగా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి మరియు గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిజెపి జెండా ఎగరాలి..తిరుపతి



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్ )

ఓదెల మండలంలోని బాయ్ అమ్మపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓదెల మండలంలో బిజెపి పార్టీ గెలుపు దిశగా అందరూ సముచితంగా పనిచేసే పార్టీ గెలుపుకు కృషి చేయాలని తిరుపతి అన్నారు

బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు ఈరోజు ఓదెల మండలం బాయమ్మ పల్లె గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రీ సంజీవరెడ్డి పిలుపు తో ఓదెల మండల బిజెపి ప్రబారి కొమ్ము తిరుపతి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొమ్ము తిరుపతి యాదవ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఏవిధంగా ముందుకు వెళ్లాలో కార్యకర్తలకు దిశా నిర్దేశంచేశారు బుధవారం జరిగే ఓదెల మండల స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశానికి కార్యకర్తలు పార్టీ అభిమానులు ఈ ( ఏ విధమైన వర్గం విభేదాలు లేకుండా )... ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కార్యకర్తలకు పిలుపును ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుక్కల మహేందర్ పుల్ల సదయ్య ఎర్రవెల్లి అనిల్ రావు దాత రాకేష్ పటేల్ చర్లపల్లి రాజు కొత్త వెంకట్ రెడ్డి కొల్లూరి మధునయ్య కొంగరి అనిల్ చేలుసూరి మధునయ్య పుల్ల సదయ్య తుడి రాజేందర్ నరిగే లక్ష్మణ్ రాపర్తి స్వామి నాగరాజు మైపాల్ రెడ్డి ఇందుర్తి బిక్షపతి ముత్యాల రమేష్ క్యాతం సాయి సత్యం నరసింహ చారి జింకిరి సంపత్ నిర్ల సంతోష్ మార్క బిక్షపతి కోమల మధుకర్ కొమురయ్య దిల్స్ సాయి మనోహర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ఆశ్రఫ్ ఖాన్ తండ్రి అంతిమ యాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లిఆశ్రఫ్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించి అధర్య పడదు అని నేను ఉన్నాను-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ధైర్యం చెప్పారు రామగుండంలి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అనుచరుడు పి ఆరవో ఆశ్రఫ్ ఖాన్ తండ్రి బుధవారం రాత్రి తన నివాసం లో అనారోగ్యంతో చనిపోగా, గురువారం ఎమ్మెల్యే విషయం తెలుసుకొని తన నివాసనికి వెళ్లి వారి కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించి, తన కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పి, అంతిమ యాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ప్రజలు, అభిమానులు, కుటుంబికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన తాసిల్దార్ ధీరజ్ కుమార్



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 04(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గుంపుల రామభద్ర వంతెన సమీపంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా

విగ్రహాలు నిమజ్జనం చేసే తరుణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు అధికారులు చూపించిన స్థలంలోనే నిమజ్జనం చేయాలని భక్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఎంపీ ఓ ఎంపీ షబీర్ భాష స్థానిక పంచాయతీ కార్యదర్శి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# సామూహిక నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**హిందూ ఉత్సవ సమితి చొప్పదండి**



చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)

ప్రతి సంవత్సరం హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకునే సామూహిక నిమజ్జనోత్సవాల్లో చొప్పదండి పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి నాయకులు పిలుపునిచ్చారు.ఈ సంధర్భంగా చొప్పదండి పట్టణంలోని మార్కండేయ దేవాలయం నందు సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాత రోజునే శుక్రవారం గణేష్ నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి నిర్ణయించిందని, ఈ మేరకు హిందూ సమైక్యతను చాటి చెప్పేందుకు ఏర్పాటు చేయబడ్డ వినాయక నిమజ్జనోత్సవాల్లో భాగంగా 5వ తేది శుక్రవారం రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఈ ఉత్సవంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునీందర్ నాయకులు కటుకం మల్లిఖార్జున్, మోలుమూరి రమేష్, దండె లింగన్న, దూస రాము, పొన్నాల తిరుపతి, బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, చిల్ల శ్రావణ్, దండే సత్యానందం, గుర్రం ఆనంద రెడ్డి, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చెట్టిపెల్లి కిషన్, ఉడుత శంకరయ్య, సిరిపురం శ్రీనివాస్, భోగ హరికిషన్, సిరిపురం లింగమూర్తి, ఆంజనేయులు, అనుమండ్ల లక్ష్మీరాజం, రాజు బద్దం శశి, స్వర్గం శ్రీనివాస్, జాగిరి రాజేందర్, ఎలిగేటి నాగరాజు, సంతోష్ గుప్తా, గుండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణం లో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 04( అక్షరం న్యూస్)

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో రేపు జరగనున్న వినాయక నిమర్జనానికి సంబంధిం చిన ఏర్పాట్లను స్థానిక నాయ కులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరిశీలించారు. అనంతరం 1వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వినాయక నగర్ లో కొలువైన గణనాథుని వద్ద కుంకుమ పూజ, అన్నదానం



చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణ కేంద్రంలోని 4వ వార్డు పరిధిలోని వినాయక నగర్ లో 39 వ గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని మండపం వద్ద మహిళలు భక్తి, శ్రద్ధలతో కుంకుమ పూజ మరియు అన్నదాన కార్యక్రమం మంటప నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు చిరు కానుకగా ప్లేట్ లను అందించి పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ లు చేపూరి హేమ-సత్యనారాయణ, బిజిలి అనిత,మంటప నిర్వాహకులు మేరుగు ఓదెలు, ఆడెపు మహేందర్, ఇప్పనపెల్లి రాజేశం, గుర్రం ఆనంద రెడ్డి, అరుకాల లక్ష్మీనారాయణ, మామిడాల రాజు, కోమకుల శంకరయ్య, తడిగొప్పుల రాజు, అడిగోప్పుల రాములు, కొక్కుల మల్లేశం, మిట్టపెల్లి బుచ్చయ్య, దూస స్వామి కిరణ్, నరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేప్, పొక్సో కేసులో నేరస్తునికి జీవిత కాలం జైలు శిక్ష



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 04(అక్షరం న్యూస్)

పోలీస్ స్టేషన్ పోత్కపల్లి ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సిలారపు రమేష్ వయసు 38 మైనర్ బాలిక ను రేప్ చేసిన సంఘటనలో పెద్దపల్లి కోర్టు నేరస్తుడికి జీవితకాలం జైలు శిక్ష విధిస్తూ 21.000 రూపాయలు జరిమల విధించారు .స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సిలారపు రమేష్ గత 02.06.2022 రోజున ఓ మైనర్ బాలికను ఇంట్లోకి తీసుకెళ్లి రేప్ చేసిన సంఘటన చోటుచేసుకుంది ఈ నేపథ్యంలో బాధిరాలు తాత అమ్మమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై శీలం లక్ష్మణ్ కేసు నమోదు చేశారు అప్పటి ఏసిపి ఎస్ సారంగపాణి దర్యాప్తు ముమ్మరం చేసి బాధితురాలు వాంగ్మూలాలు ఎస్సై కే మౌనిక పెద్దపల్లి చేత రికార్డు చేయించారు ఇక అదే తనంలో అదే రోజు ముద్దాయిని అరెస్టు చేసి రిమండ్ కి పంపించారు నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో ఈరోజు చార్జిషీట్ దాఖలు చేసి ఫస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి పెద్దపల్లి కోర్టు లో విచారణ చేపట్టారు ఇరువురి వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి కే సునీత నేరస్తుడికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ 21.000 రూపాయలు జరిమానా విధించారు అదేవిధంగా బాధితురాలికి ఐదు లక్షల రూపాయల కంపెన్సేషన్ అందించాలని డిఎల్ఎస్ ఏ కు ఆదేశం జారి చేశారు ఈ నేపథ్యంలో నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్: బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు.పెద్దపల్లి డిసిపి. పి. కరుణాకర్ మరియు జి. కృష్ణ, ఏసీపీ పెద్దపల్లి గార్ల పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి, నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన సీఐ సుబ్బారెడ్డి సుల్తానాబాద్ , ఎస్సై. దీకొండ రమేష్ , కోర్ట్ కానిస్టేబుల్. పి శ్రీనివాస్, హెచ్ సి . 204, జె. రాజు పిసి. 2332 మరియు ప్రాసిక్యూషన్ బృందాన్ని రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ అభినందనలు తెలిపారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)

చొప్పదండి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు.అనంతరం పట్టణంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి.**
- **ప్రముఖ సామాజికవేత్త సబ్బాని వెంకట్**



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:

గణపతి నవరాత్రి ఉత్సవాలను ముగించుకొని హుజురాబాద్ నియోజకవర్గంలోని పట్టణాల్లో, గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చెసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ నిమజ్జన సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ అధికారులు పోలీసు యంత్రాంగం పలు చర్యలు తీసుకోవాలని ప్రముఖ సామాజికవేత్త సబ్బాని వెంకట్ ప్రకటనలో తెలిపారు. గణేష్ నిమజ్జనానికి తీసుకెళ్లే సమయంలో ప్రజలు చెరువులు, కుంటల దగ్గరికి వెళ్ళినప్పుడు చిన్న పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని, ప్రభుత్వ అధికారుల సూచనలను తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఊరేగింపు నిమజ్జనం సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

# జమ్మికుంట లోని 13వ వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

**-సామాజిక కార్యకర్త కొమ్ము నరేష్**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాధి జమ్మికుంట 13 వ వార్డులో పలు అభివృద్ధి పనులకై చొరవ తీసుకొని సమస్యలు తీర్చాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహ్మద్ అయాజ్ కు సామాజిక కార్యకర్త కొమ్ము నరేష్ వినతి పత్రం అందజేశారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ ఊళ్ళ పోచమ్మ చుట్టూ సీసీ , ఇదే రహదారిలో గుంట బంగారి పోచమ్మ వెళ్లే దారి గుంతల మయంగా మరి వర్షాలు పడితే ప్రజలు రహదారి నుండి వెళ్లకుండా బురద ఏర్పడుతుందని వెంటనే సిసి రోడ్డు వేయాలని అన్నారు. స్మశాన వాటికకు వెళ్లే దారి సిసి రోడ్డు నిర్మించాలని, మాచినపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు కూడా మరమ్మత్తులు చేసి డ్రైనేజీ నిర్మించాలని అన్నారు. 13వ వార్డులో ఎన్నో సమస్యలు ఉన్నాయని ఇట్టి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పలు అభివృద్ధి పనులు చేయాలని జమ్మికుంట పట్టణ మున్సిపల్ కమిషనర్ ని కలిసి సమస్యలు వివరించగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఈ సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారని నరేష్ తెలిపారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం.

**బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్**



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 04/అక్షర న్యూస్:
ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన జడ్పిటిసి ,ఎంపిటిసి సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎలక్షన్లలో బిజెపి జెండా ఎగరవేస్తామని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని ఈసారి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో ఎంపీటీసీ , జడ్పీ అభ్యర్థులను గెలుస్తామని దానికి అనుగుణంగా పార్టీ కార్యచరణ నిర్వహిస్తున్నామని ప్రభుత్వ వ్యతిరేక విధానాల బిజెపికి మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని అందరం సద్వినియోగం చేసుకోవాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఉప్పుల రమేష్,గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డి,ఎనగంటి మహేందర్,రావుల విజయ్ బాబు, తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, మద్దూరి మల్లేష్, బండ రాజకుమార్, రాజఅంకుశవాలి, మొత్కూరి మహేష్, నరేందర్ రెడ్డి,అరవింద్,చంద్రయ్య, రమేష్,రాములు,వెంకటేష్, నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కు ఘన సన్మానం



కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని క్యాంపు కార్యాలయంలో ఇటీవల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్గా నియామకమైన ముక్కెర సతీష్ కుమార్ ను గురువారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, ప్రజల సమస్యలపై నాయకుల కృషి వంటి అంశాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా ఒక శక్తివంతమైన సాధనమని పేర్కొంటూ పార్టీ బలోపేతానికి, యువతను ఏకం చేసి గ్రామాల నుండి పట్టణాల వరకు కాంగ్రెస్ సిద్ధాంతాలను చేరవేసేలా సత్తీష్ కృషి చేస్తాడని తనకు గట్టి నమ్మకం ఉందన్నారు.పార్టీని బలపరిచే ప్రతి యోధుడికి, ప్రతి కార్యకర్తకు సోషల్ మీడియా ఆయుధంలాంటిదని, పార్టీ అభివృద్ధి కోసం, ప్రజాస్వామ్యాన్ని బలపరిచే దిశలో నూతన సోషల్ మీడియా బృందం కృషి చేస్తుందని ఆశిస్తూ దీనికి తన పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మానకొండూరు మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, చలిగంటి సంపత్, చలిగంటి ఓదెలు, రేమిడి శ్రీనివాస్ బుర్ర శ్రీధర్, మాతంగి సహదేవ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపెల్లి వెంకటరమణ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేప్ మరియు పొక్సో కేసులో నేరస్తునికి జీవిత కాలం జైలు శిక్ష విధించిన కోర్టు

ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 04(అక్షరం న్యూస్)
పోలీస్ స్టేషన్ పోత్కపల్లి ఉప్పరపల్లి గ్రామానికి చెందినశిలారపు రమేష్ మైనర్ బాలికను చేశారని రుజువయినందున ఫోక్సో చట్టం కింద జీవిత ఖైదు కఠిన కారాగార శిక్ష విధిస్తూ 21000జరిమానా విధించిన పెద్దపల్లి న్యాయమూర్తి కె సునీతస్థానిక వివరాలకు వెళ్తే పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సిలార రమేష్ వయసు 38 తేదీ 02,06,2022 రోజున ఓ మైనర్ బాలికను పైశాచిక బలాత్కారం చేసి. అఘాయిత్యానికి పాల్పడ్డారని బాలిక తాతయ్య అమ్మమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై శీలం లక్ష్మణ్ కేసు నమోదు చేశారు ఈ నేపథ్యంలో అప్పటి ఏసిపి సారంగపాణి దర్యాప్తు ప్రారంభించి బాధితురాలు వాగమూలాని ఎస్ ఐ కే మౌనిక చేత రికార్డు చేయించారు ముద్దాయిని అదే రోజు పట్టుకొని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ పంపించినారు నేనే పద్యములు నేర్పరచదును పూర్తిచేసిన కోర్టు చార్జీలు దాఖలు చేసేయ్ ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జి పెద్దపల్లి కోర్టులో కేసు విచారణ జరిగా న్యాయమూర్తి కే సునీత ఇరువురి వాదనలు విని అనంతరం నేరస్థుడు సిలారపు రమేష్ నేనేం చేసినట్టు రోజు కావడంతో ముద్దాయి జీవిత కఠిన కారాగార జైలు శిక్ష విధిస్తూ 21.0000 రూపాయలు జరిమానా విధించారు అదేవిధంగా బాధితురాలికి ఐదు లక్షల రూపాయల కంపెన్సేషన్ ఇప్పించాలని డిఎల్ఎస్ఎ ఆదేశాలు జారీ చేశారు నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్: బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు పెద్దపల్లి డిసిపి. పి. కరుణాకర్ మరియు జి. కృష్ణ, ఏసీపీ పెద్దపల్లి గార్ల పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశపెట్టడానికి, నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన సీఐ సుబ్బారెడ్డి సుల్తానాబాద్ , ఎస్సై. దీకొండ రమేష్ , కోర్ట్ కానిస్టేబుల్. పి శ్రీనివాస్, హెచ్ సి . 204, జె రాజు పిసి . 2332 మరియు ప్రాసిక్యూషన్ బృందాన్ని రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలిపారు

# వరద బాధితులను ఆదుకుంటాం

- **సీఎం: రేవంత్ రెడ్డి**
- **ఆందోళన వద్దు ధైర్యంగా ఉండండి అంద రినీ ఆదుకుంటాం**
- **మృతుల కుటుంబాలకు 5 లక్షల నష్ట పరి హారం**
- **కొడంగల్ తో సమానంగా కామారెడ్డినీ అభివృద్ధి చేస్తా**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 4/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీవర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న పంటలు వరద ఉధృతికి కొట్టుకుపోయిన వంతెనలు రహదారులను ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు హైదరాబాద్ నుండి హెలికాప్టర్లో మోతెకు చేరుకున్న ఆయన అక్కడనుండి రోడ్డు మార్గం ద్వారా లింగంపేట మండల కేంద్రంలోని లింగంపల్లికుర్దు వంతెనను సందర్శించి శాశ్వత నిర్మాణం చేపట్టాలని అధి కారులను ఆదేశించారు అనంతరం బూర్గి ద్ద వద్ద నష్టపోయిన పంట పొలాలను పరి శీలించారు అనంతరం అక్కడ ఏర్పాటు చే సిన ఫోటో ప్రదర్శనసందర్శించారు రోడ్లు పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిం చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానికుల తో మాట్లాడారు కొడంగల్ తో సమానంగా కామారెడ్డి జిల్లాను అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆయన మాటిచ్చారు వరద నష్టం పై గ్రామాలవారిగాఅంచనాలు రూ పొందించి ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదు కుంటానని అన్నారు బ్రిడ్జిలు మైనర్ మేజర్ ప్రాజెక్టులతో పాటు దెబ్బతిన్న రహదారు లు పంట నష్టానికి సహాయం అందిస్తామని అన్నారు శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాల ని అధికారులు ఆదేశించారు వరదల వల్ల పొలాల్లో పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించేందుకుప్రత్యేకనిధులను మంజూ రు చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఆ యన వెంట మంత్రులు సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడు మ హమ్మద్ అలీ షబ్బీర్ పిసిసి అధ్యక్షుడు మ హేష్ కుమార్ గౌడ్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మద న్ మోహన్ రావు బాన్సువాడ ఎమ్మెల్యే పో చారం శ్రీనివాస్ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:
జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చిత్రపటాలకు గురువారం రోజున బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకని రాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ ,గ్రామీణ ప్రాంత ప్రజలు కోరిక మేరకు కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దృష్టికి జమ్మికుంట పట్టణంలో దక్షిణ ఎక్స్ప్రెస్, రాయపూర్ ఎక్స్ప్రెస్ రైళ్లు నిలపాలని కోరగా శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లి జమ్మికుంట రైల్వే స్టేషన్ లో రెండు రైళ్లను నిలిపే విధంగా ప్రజలకు సౌకర్యార్థం తీసుకొచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్ గుత్తికొండ రాంబాబు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కార్డు తప్పనిసరి

**బిఎన్ ఆర్ కె ఎస్ జిల్లా కార్యదర్శి: అబ్దుల్ రజాక్**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 4/ అక్షరంన్యూస్: కార్మికులు లేబర్ కార్డు త ప్పనిసరిగా తీసుకోవాలని భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కార్య దర్శి అబ్దుల్ రజాక్ తెలిపారు గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆయన కార్మికు లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భవ న నిర్మాణరంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మి కుడు తప్పనిసరిగా లేబర్ కార్డు కలిగి ఉం డాలని అన్నారు ప్రభుత్వపరంగా అందిస్తున్న పథకాలను కేవలం కార్డ్ ద్వారానే పొం దవచ్చని అన్నారు కార్డు కలిగి ఉంటేనే కా ర్మికులకు కూతుర్ల వివాహానికి ప్రసూతికి 3 0 వేల చొప్పున కార్మికుని సహజ మరణా నికి రెండు లక్షలు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు పొందవచ్చని తెలిపారు సి ఎస్ ఐ ద్వారా కార్మికులకు ఉచిత వైద్య సేవలు అందుతాయని తెలిపారు ఈ కార్యక్రమం లో సి.ఎస్.ఐ హెల్త్ సెంటర్ మేనేజర్ ప్రవీణ్ నాయక్ కో ఆర్డినేటర్ సాయిలు బిఎన్ ఆ ర్ ఎస్ కె నాయకులు గణేష్ మేస్త్రి నాగరా జు మేస్త్రి మానయ్య మేస్త్రి తదితరులు పా ల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ వల్ల మాల యువతకు నిరుద్యోగులకు నష్టం జరుగుతుంది..

**ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్**



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:
హుజురాబాద్ నియోజకవర్గ మాల సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ మాల మేలుకో అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణ పైన రాష్ట్ర కమిటీ తీసుకునే నిర్ణయాలకు నియోజకవర్గ వ్యాప్తంగా మాలలు ఐక్యమై ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన ఓయూ యూనివర్సిటీ మాలవిద్యార్థి సంఘం జెఎసి చైర్మన్ మాదాసు రాహుల్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాల యువతకు విద్యార్థులకు నిరుద్యోగులకు ఉద్యోగులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో మాల కుటుంబాన్ని జాగతం చేస్తామని మాల సంఘాలన్నీటిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేసుకొని మాలలకు జరిగే అన్యాయంపై పోరాటం చేయాలని అన్నారు. మనలకు రిజర్వేషన్లు శాతాన్ని పెంచుకోవడానికి కృషి చేయాలని, సామాజిక వర్గాన్ని రోస్టర్ పాయింట్లు కేటాయించే విధంగా ప్రభుత్వంపై తీసుకొచ్చే విధంగా కార్యచరణ రూపొందించుకొని మరల ముందుకు పోవాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు మాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు మాదాసు మొగిలి, శీలం శ్రీనివాస్, మాదాసు సునీల్, తప్పెట రమేష్, నరేందర్ సుంకర రమేష్, ఓరెమ్ సాగర్, గుత్తికొండ రాంబాబు, చిరంజీవి, శ్రీనివాస్, రవీందర్, సుమన్, పోతుల రత్నం, భోగం చిరంజీవి, కప్పల రాజేందర్, గూడెపు శివకుమార్, రౌతు మోహన్, పర్లపల్లి శంకర్, ముక్క వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి సెప్టెంబర్ 4/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని మోడల్ స్కూల్ లో గురువారం ఉపా ధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ స ర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్క రించుకుని పాఠశాలలో ఉపాధ్యాయ దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి కళాశా ల ప్రిన్సిపల్ తోట గాంధీ పూలమాలవేసిఘ నంగా నివాళు లు అర్పించారు అనంతరం ఉపాధ్యాయులనుశాలువాలతో సన్మానిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తన జీవి తంలో ఉపాధ్యాయుడుగా అందించిన సే వలే అత్యంత తృప్తినిచ్చాయని తన జీవి త చరిత్రలో రాసుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 ఉపా ధ్యాయులకు ప్రత్యేక రోజనిఅన్నారు ఈ కా ర్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్ బ లవంతరావు శివకుమార్ లక్ష్మణ్ సింగ్ త దితరులు పాల్గొన్నారు.

# భక్తి మార్గంతోనే శాంతి సౌభ్రాతృత్వం

## గొల్లపల్లిలోని రెడ్డి కాలనీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 04 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం గొల్లపల్లిలోని రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గురువారం రాత్రి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం ఘనంగా ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు తెలిపి పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలకు, కాలనీవాసులకు మండప నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మహిళలు కుంకుమ పూజ నిర్వహణ



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో వారియర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణనాథునికి 51 రకాల నైవేద్యాలను సమర్పించి మహిళలందరూ కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు,మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అవయవ దానం చేద్దాం - జీవన ప్ర'దాత'లమవుదాం..




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలో సదాశయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సదస్సు కార్యక్రమం కార్తికేయ ఐటిఐ కళాశాలలో చైర్మన్ లెంకలపెల్లి శరత్ సమక్షంలో, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి గురూజీ విద్యార్థులకు అవయవ దానం గూర్చి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి లెంకలపల్లి శరత్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ మన తనువు మట్టిలో కలిసిన మన అవయవాలతో ఇతరులకు పునర్జన్మను ఇవ్వడమే అవయవ దానం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మరణం తర్వాత శరీరం దేనికి పనికిరాదని, కాల్చి వేస్తే బూడిద తప్ప ఏమీ రాదని, గుంతలో పూడిస్తే మట్టిపాలవుతుందని, అదే అవయవ దానం చేస్తే జీవితంలో మనం ఒక గొప్ప పని చేశామన్న సంతృప్తి ఈ రకంగా కలుగుతుందని అన్నారు.ఒకరి మరణాంతరం చేసే అవయవదానం మరొకరి ప్రాణాన్ని, ఓ కుటుంబాన్ని నిలబడుతుందని, మరణం తర్వాత కూడా జీవించగలిగేటటువంటి ఓ గొప్ప ప్రయత్నమే అవయవదానం అని కొనియాడారు. ఈ సందర్భంగా, ప్రపంచమే చీకటిగా బ్రతుకుతున్న చూపు లేని వారి కోసం, మా వంతుగా మా కళ్ళను దానం చేస్తామని తెలియజేశారు. తద్వారా ఇతరుల జీవితాలలో వెలుగులు నింపడమే కాకుండా మనం మరణించిన కూడా అవయవ దానం పొందిన వారిలో మాత్రం జీవించే ఉంటామని అన్నారు. అదే విధంగా, అవయవదానం చేయడానికి అందరూ ఐక్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్, యాంసాని సందీప్, అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

## ఎమ్మెల్యే ను ప్రశంసించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 4/ అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మో హన్ రావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు భారీ వర్షాలనేపథ్యంలో ప్రజ లకు అండగా నిలబడి ప్రజాప్రతినిధులను అధికారులను అప్రమత్తం చేసి శాస్త్రీయ కో ణంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రాణ న ష్టం జరగకుండా నివారించగలిగినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ తో పాటు డి ఎ స్పి శ్రీనివాస్ రావు ఆర్ డి ఓ పార్థ సింహా రెడ్డిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యే కంగా అభినందించారు వర్షంలో తడుస్తూ వరద బాధితులకు అండగా నిలబడి నేను న్నాననే ధైర్యం కల్పించి రాత్రింబవళ్లు శ్ర మించి ప్రజలను రక్షించారని ఎలాంటి ప్రా ణ నష్టం జరగకుండా అధికారులను సమ న్వయపరిచి కాపాడారని ప్రత్యేకంగా సీఎం ప్రశంసించారువందేళ్లలో ఇంతటి భారీ వ ర్షాలు వరదలు ఎల్లారెడ్డిలోఎప్పుడు చూడ లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మో హన్ రావు ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ప్ర త్యేక నిధుల ప్యాకేజీ మంజూరు చేసి దెబ్బ తిన్న రహదారులు వంతెనలు మౌలిక వస తులు పునరుద్ధరించాలని సీఎంను కోరా రువరదల సమయంలో జిల్లా అధికారుల కృషి తీసుకున్న ప్రత్యేక శ్రద్ధను అభినంది స్తూ ప్రత్యేకంగా ప్రస్తావించారువరదల్లో చి క్కుకున్న ప్రజలను కాపాడడానికి పోలీసు యంత్రాంగం ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు ప్రత్యేక చొరవ తీసుకున్న డిఎస్పి శ్రీనివాస రావు తోపాటు కాంగ్రెస్ నాయకుల గురించి సీఎం సమక్షంలో ప్రస్తావించి అభినందించా రువిపత్తు సమయంలో మంత్రులు సీతక్క ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరదల పరిస్థితిని నిరంతరం పర్యవే క్షిస్తూ ప్రజల రక్షణకు కావలసిన అన్ని వన రులను సమకూర్చారని ఎమ్మెల్యేఅన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ను ప్రశంసించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నప్రసాదన విరాతణ.



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీస్పెషల్టి హాస్పిటల్ యజమాన్యం గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఇల్లందకుంట రామ సాయి వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామ సాయి వృద్ధాశ్రయం మేనేజర్ ఆదిరెడ్డి మాట్లాడుతూ ఆశ్రమంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసినందుకు హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్ ఆకుల శ్రీనివాస్, అయ్యప్ప గుడి కమిటీ సభ్యులు ఆడవాల శ్రీధర్, ఆలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్క దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు, పేద ప్రజలకు, సామాజిక , సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ముందు ఉంటామని, నియోజకవర్గంలో అనేక గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులను పంపిణీ చేశామని అన్నారు.

## మరో ఐదు రోజుల్లో ముగుస్తున్న 100 రోజుల కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వందరోజుల కార్యక్రమం మరో ఆరు రోజుల్లో ముగుస్తుంది. నగరపాలక సంస్థ గత 94 రోజులుగా రామగుండం వివిధ డివిజన్లో అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఈనెల 10న ఈ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం ముగుస్తుంది.వంద రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఇందిరా నగర్ లో క్లీన్ లీ నెస్ టార్గెట్ యూనిట్ గా గుర్తించిన గార్బేజ్ వల్నరెబుల్ పాయింట్ శుభ్రం చేశారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించగా సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , వార్డు అధికారి సాయి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ జవాన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## నిమజ్జనం అప్రమత్తతో నిర్వహించాలి. శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్.



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ సెప్టెంబర్ 4.

నిమజ్జన సమయంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చూడు చేసుకోకుండా అధికారులు అప్రమత్తతో వివరించాలని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ సూచించారు. వినాయక చవితి పురస్కరించుకొని గురువారం పట్టణంలోని నిజం చెరువులో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ..భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్తు, గజ ఈతగాళ్లు, క్రేన్లు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా వినాయక మండపాలు ఏర్పాటు చేసి భక్తులు ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను అడిషనల్ కలెక్టర్ శ్రీమతి అరుణ శ్రీ తో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈ సమావేశంలో స్థానిక పోలీస్ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, సురక్షితంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి కావడానికి అన్ని విభాగాల సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు.

అంతేకాకుండా నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన రోడ్డు సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, లైటింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక వాహనాలు, శానిటేషన్, భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గణేష్ నిమజ్జన సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు తగిన బందోబస్తు కల్పించాలని, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత మరియు భద్రత చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అన్నారు. భక్తులు ఆనందంగా, ప్రశాంతంగా ఉత్సవాన్ని పూర్తి చేసుకునేలా ప్రతి చిన్న విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు .




## అల్లరి నరేశ్..ఆల్కహాల్ టీజర్ విడుదల




అల్లరి నరేశ్ నటిస్తున్న తాజా సినిమా ఆల్కహాల్ . రుహానీ శర్మ కథానాయిక. మెహర్ తేజ్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. వచ్చే ఏడాది జనవరి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సత్య, నిహారిక ఎన్ఎమ్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. 'ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీ-జర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీ-జర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటు-డిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో సత్య సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు-కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో కాస్త క్యూరియాసిటీ-ని పెంచుతుందనే చెప్పాలి. సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. నూతన సంవత్సర కానుకగా జనవరి 1, 2026న 'ఆల్కహాల్' విడుదల కానుంది.

## ఆంధ్రాకింగ్ తాలూకా...రామ్




టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్నతాజా ప్రాజెక్ట్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన -టైటిల్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. కాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ లాంచ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను సెప్టెంబర్ 8న లాంచ్ చేయబోతున్నారు.

## ఐపీఎల్ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్..

**టికెట్లపై భారీగా పెరిగిన జీఎస్టీ**

కొత్త వస్తు సేవల పన్ను రేట్లు ఇప్పుడు క్రికెట్‌పై కూడా ప్రభావం చూపనున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ టిక్కెట్లు ఖరీదైనవి కానున్నాయి. దీని కారణంగా, అభిమానులు మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళ్లాలని అనుకుంటే, వారి జేబులపై మరింత భారం పడేలా ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సెప్టెంబర్ 3న న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై %+ూ% పెంచాలని నిర్ణయించారు. ఇందులో 12 శాతం పెరుగుదల ఉంది. దీని ప్రభా వం ఐపీఎల్ 2026 సమయంలో చూడొచ్చు. జీఎస్టీ కౌన్సిల్ సమా వేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై 40 శాతం జీఎస్టీ విధించాలని నిర్ణయిం చారు. గతంలో ఇది 28 శాతం ఉండేది. దీని కారణంగా, ఐపీఎల్ టిక్కెట్లు మరింత ఖరీదైనవి కావొచ్చు. ఇది టికెట్ అభిమానుల జేబు లపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. మ్యాచ్ చూడటానికి స్టేడియా నికి వెళితే, టికెట్ కొనడానికి ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. గతం లో, రూ.1000 విలువైన ఐపీఎల్ టిక్కెట్లపై 28% జీఎస్టీ విధించారు. దీంతో టికెట్ మొత్తం రూ.1280 అయింది. ఇప్పుడు కొత్త రేటు ప్రకా రం, ఈ టికెట్ ధర రూ.1400 అవుతుంది. అంటే, అభిమానులు రూ.120 ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా, రూ.500 టికెట్‌పై, ఇప్పుడు రూ.640కి బదులుగా రూ.700 చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు, రూ.2000 టికెట్‌పై అభిమానులు రూ.2560కి బదులుగా రూ.2800 చెల్లించాల్సి ఉంటుంది. దీని ప్రభావం ఐపీఎల్ 2026 సమయంలో స్టేడియంలో కనిపిస్తుంది. ఐపీఎల్ టిక్కెట్ల ధర పెరిగితే, స్టేడియంలో అభిమానుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో, పెద్ద సంఖ్యలో అభిమానులు మ్యాచ్‌ను ఆస్వాదించడానికి స్టేడియానికి వెళతారు.

# బేస్ ధరను పెంచిన బీసీసీఐ



బీసీసీఐ, డ్రీమ్11 మధ్య ఒప్పందం ముగిసింది. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన క్రికెట్ బోర్డు అయిన బీసీసీఐ కొత్త స్పాన్సర్ కోసం చూస్తోంది. నివేదికల ప్రకారం.. ఆసియా కప్‌లో టీమిండియా స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనుంది. అయితే, ఈ సమయంలో బీసీసీఐ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. టీమిండియాను స్పాన్సర్ చేయడానికి కనీస ధరను పెంచింది. ఇప్పుడు టీమిండియాకు స్పాన్సర్ కావాలనుకునే ఏ కంపెనీ అయినా, ప్రతి ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌కు రూ.3.5 కోట్లు చెల్లించాలి. అదే ఐసీసీ, ఆసియా కప్ టోర్నమెంట్ల మ్యాచ్‌లకు ఈ మొత్తం రూ.1.5 కోట్లు ఉంటుంది.బీసీసీఐ, డ్రీమ్11 మధ్య ఒప్పందం 2026 వరకు ఉంది. ఈ ఒప్పందం ప్రకారం, డ్రీమ్11 ద్వైపాక్షిక మ్యాచ్‌లకు రూ.3.17 కోట్లు, టోర్నమెంట్ మ్యాచ్‌లకు రూ.1.12 కోట్లు చెల్లించేది. ఇప్పుడు బీసీసీఐ ఈ మొత్తాలను దాదాపు రూ.30 నుంచి 40 లక్షలు పెంచింది. ఈ కొత్త మొత్తం మార్కెట్ రేట్ల కంటే ఎక్కువ అని తెలుస్తోంది. ద్వైపాక్షిక మ్యాచ్‌లకు బీసీసీఐ ఎక్కువ డబ్బు తీసుకుంటుంది. ఎందుకంటే ఈ మ్యాచ్‌లలో కంపెనీ పేరు ఆటగాళ్ల జెర్సీ ఛాతీ భాగంలో ఉంటుంది. అయితే ఐసీసీ, ఆసియా కప్ వంటి ఈవెంట్లలో ఇది సాధ్యం కాదు. ఈ టోర్నమెంట్‌లలో స్పాన్సర్ పేరు ఆటగాళ్ల స్లీవ్‌లపై మాత్రమే ఉంటుంది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రూ.400 కోట్లకు పైగా ఆదాయం లభించే అవకాశం ఉంది. బీసీసీఐ రాబోయే మూడు సంవత్సరాలకు స్పాన్సర్‌షిప్ కోసం చూస్తోంది. ఈ కాలంలో మొత్తం 130 మ్యాచ్‌లు ఉంటాయి. వీటిలో టీ20 ప్రపంచ కప్ 2026, వన్డే ప్రపంచ కప్ 2027 కూడా ఉన్నాయి. ఈ 130 మ్యాచ్‌ల నుంచి బోర్డుకు మొత్తం రూ.400 కోట్లకు పైగా ఆదాయం రావచ్చు.బీసీసీఐ టైటిల్ స్పాన్సర్ కోసం బిడ్‌లను సెప్టెంబర్ 16న ఆహ్వానించింది. దీని అర్థం సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్‌లో టీమిండియా స్పాన్సర్ లేకుండానే ఆడుతుంది. బీసీసీఐ ఇటీవల స్పాన్సర్‌షిప్ కోసం కంపెనీల నుంచి దరఖాస్తులను కోరింది. ఇందులో గేమింగ్, బెట్టింగ్, క్రిప్టోకరెన్సీ, పొగాకు కంపెనీలపై స్పష్టంగా నిషేధం విధించింది. దీనికి తోడు, ప్రస్తుతం స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు ఉన్న స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్లు, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్-ఫైనాన్స్ కంపెనీలు కూడా దరఖాస్తు చేసుకోలేవు.

# పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క ఘాటి

**గ్లింప్స్‌ను పంచుకున్న ప్రభాస్**




అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన సినిమా 'ఘాటి' ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా ఈనెల 5న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా రిలీజ్ గ్లింప్స్ విడుదలైంది. అగ్రకథానాయకుడు ప్రభాస్ దీన్ని పంచుకున్నారు. 'వాళ్లు ఊరుకోరు, వీళ్లు ఊరుకోరు, అంటే నేను ఊరుకోను..' అంటూ సీరియస్ డైలాగుతో పవర్‌ఫుల్ పాత్రలో అనుష్క కనిపించారు. అనుష్క లీడ్ రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఒడిశా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ఘాటి' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటిస్తున్న సినిమా కావడంతో.. మొదటి నుంచి 'ఘాటి'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్, -ట్రైలర్.. అనుష్క చేయబోయే విధ్వంసానికి శాంపిల్‌గా ఉండగా.. లే-టె-స్ట్‌గా ప్రభాస్ చేతుల మీదుగా విడుదల అయిన రిలీజ్ -ట్రైలర్ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ రిలీజ్ -ట్రైలర్‌ను సోషల్ మీడియా ఖాతా ద్వారా రిలీజ్ చేశాడు డార్లింగ్. ఇక ఈ రిలీజ్ ట్రైలర్ మాత్రం అదిరిపోయిందనే చెప్పాలి. అనుష్క చేయబోయే ఊచకోతకు గూస్‌బంప్స్ గ్యారెంటీ అనేలా ఉంది. స్వీటీ- చేసిన యాక్షన్ సినిమాకే హైలెట్‌గా నిలిచేలా ఉంది. సూపర్బ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సాగిన రిలీజ్ -ట్రైలర్‌లో అనుష్క పర్ఫామెన్స్ మామూలుగా లేదు. శీలావతిగా ఆమె చేసిన పోరాట సన్నివేశాలు -ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈసారి దర్శకుడు క్రిష్ ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో అనుష్కతో ఊచకోత చేయించినట్టు-గా ఉంది. అనుష్క ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ముందే రానని చెప్పినప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పటికే రానాతో ఫోన్ కాల్‌లో మాట్లాడిన స్వీటికి ఇప్పుడు ప్రభాస్ రిలీజ్ -ట్రైలర్ లాంచ్ చేయడం సినిమాకు మంచి బజ్ జనరేట్ అయ్యేలా చేసింది. దీంతో.. ఘాటి రాక కోసం ఎదురు చూస్తున్నారు అభిమానులు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం థియేటర్లోకి రానుండగా.. ఇంకొన్ని గంటల్లో తెరపై శీలావతి ఊచకోతను చూడబోతున్నాం. ఈ సినిమాలో అనుష్క పాత్ర అరుంధతికి మించి ఉంటు-ందనే టాక్ అయితే గట్టిగా వినిపిస్తోంది. గతంలో క్రిష్ దర్శకత్వంలో వేదం అనే సినిమాలో నటించారు అనుష్క. ఆ సినిమాలో సరోజ పాత్ర లాగే, ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి పాత్ర ప్రత్యేకంగా ఎప్పటికి ప్రేక్షకులకు గుర్తుండిపోయేలా ఉంటు-ందనే అంచనాలున్నాయి.

## అమిత్ మిశ్రా అన్ని ఫార్మాట్లకు రిటైర్

లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా గురువారం అన్ని రకాల క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అతను 2017లో ఇంగ్లాండ్‌తో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. 42 ఏళ్ల మిశ్రా 2003లో బంగ్లాదేశ్‌లో జరిగిన వన్డే ముక్కోణపు సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు.మిశ్రా భారత జట్టు తరపున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్‌గా నిలిచాడు.ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్‌లో తన రిటైర్మెంట్ ప్రకటనను పోస్ట్ చేశాడు. సోషల్ మీడియా పోస్ట్‌లో "క్రికెట్‌లో నా ఈ 25 సంవత్సరాలు చిరస్మరణీయమైనవి. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేషన్, సహాయక సిబ్బంది, నా సహచరులు, నా కుటుంబ సభ్యులకు నేను చాలా కృతజ్ఞుడను" అంటూ చెప్పుకొచ్చాడు. "నేను ఎప్పుడు, ఎక్కడ ఆడినా ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మార్చిన అభిమానుల ప్రేమ, మద్దతుకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. క్రికెట్ నాకు లెక్కలేనన్ని జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో గడిపిన ప్రతి క్షణం నా జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా మారింది" అని ఆయన అన్నారు. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా ఉన్న మిశ్రా, చివరిసారిగా 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడాడు. 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లతో ఏడో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్ మిశ్రా. ఐపీఎల్‌లో వివిధ జట్లకు ఆడుతూ అతను మూడు హ్యాట్రిక్‌లు సాధించాడు. 2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్, 2011లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ మరియు 2013లో సన్‌రైజర్స్ హైదరాబాద్. 'నా 25 ఏళ్ల క్రికెట్ జీవితం చిరస్మరణీయం. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేష అధికారులు, సహాయక సిబ్బంది, నా సహచర ఆటగాళ్లు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. నేను ఎక్కడ, ఎప్పుడు ఆడినా మద్దతు ఇచ్చి, ప్రేమ చూపిన అభిమానులకు కృతజ్ఞతలు చెప్పాలనుకుం టున్నాను. వారి వల్లే నా క్రికెట్ ప్రయాణం మరింత చిరస్మరణీయమైంది. క్రికెట్ నాకు లెక్కలేనన్ని మధుర జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో నేను గడిపిన ప్రతి క్షణం జీవితాంతం గుర్తుంచుకునే మధుర జ్ఞాపకమే.'అని ఓ వార్త సంస్థతో అమిత్ మిశ్రా అన్నారు. అమిత్ మిశ్రా.. 2003లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే ట్రై సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. 2008లో ఆస్ట్రేలియాతో మోహాలీ వేదికగా జరిగిన మ్యాచ్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన అమిత్ మిశ్రా.. 2010లో జింబాబ్వేతో తొలి టీ20 మ్యాచ్ ఆడాడు. 2013లో జింబాబ్వేతో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌లో 18 వికెట్లు పడగొట్టి జవగళ్ శ్రీనాథ్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డ్‌ను అమిత్ మిశ్రా సమం చేశాడు. బంగ్లాదేశ్ వేదికగా జరిగిన 2014 టీ20 ప్రపంచకప్ ఆడిన మిశ్రా 10 వికెట్లు తీసాడు. ఈ టోర్నీలో భారత్ రన్నరప్‌గా నిలిచింది.2017లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన మిశ్రా.. ఐపీఎల్‌తో దేశవాళీ క్రికెట్‌లో కొనసాగాడు. ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌ను 2024లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున రాజస్థాన్ రాయల్స్‌తో ఆడాడు. ఈ ఏడాది టోర్నీకి దూరంగా ఉన్నాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609